జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

**నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?**
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...?
మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన న్యూస్ ఈజ్ రైట్
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

సంపుటి 7 సంచిక 263 | హైదరాబాద్, డిసెంబరు 03 ఆదివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# కౌంటింగ్‌కు సర్వం సిద్ధం..

## పకడ్బందీగా ఏర్పాట్లు...

హైదరాబాద్: మొదట ఉదయం ఎనిమిది గంటలకు పోస్టల్ బ్యాలెట్లతో ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. అరగంట తర్వాత ఎనిమిదిన్నరకు ఈవీఎంలలోని ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుంది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎక్కువగా ఉంటే పోస్టల్ బ్యాలెట్, ఈవీఎం లెక్కింపు సమాంతరంగా కొనసాగుతుంది. ఒకవేళ చివరి రౌండ్ లోపు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తి కాకపోతే పూర్తయిన తర్వాతే చివరి రౌండ్ లెక్కింపు ప్రారంభిస్తారు. ఈ విషయంలో పరిస్థితిని పరిశీలించేందుకు కాంగ్రెస్ హైకమాండ్ కర్నాటక డిప్యూటీ సీఎం శివకుమార్‌ను హైదరాబాద్‌కు పంపింది. ఆయనతో పాటు



ఆరుగురు కర్నాటక మంత్రులు కూడా వచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థులంతా తాజ్ కృష్ణా హెూటల్‌కు రావాలని అధిష్టానం ఆదేశించింది. గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులను ఆదివారం సాయంత్రం స్పెషల్ ఫ్లైట్‌లో బెంగళూరుకు తరలించనున్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థులందరిని హైదరాబాద్‌కి పిలిపిస్తున్న నేపథ్యంలో, కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన తర్వాత, పార్టీ అథరైజ్ చేసిన ఏజెంట్‌కు ధ్రువీకరణ పత్రం ఇవ్వాలంటూ ఈసీకి కాంగ్రెస్ నేతలు విజ్ఞప్తి చేశారు.

గెలుపుపై బీఆర్ఎస్-కాంగ్రెస్ నేతల ధీమా

మరికొన్ని గంటల్లో కౌంటింగ్.. కానీ ఈలోగా నేతలు ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నేతలు కాన్ఫిడెంట్‌గా చెబుతుంటే.. కాంగ్రెస్ నాయకులు మాత్రం ఈసారి మాత్రం మార్పు ఖాయంటున్నారు.

మరికొన్ని గంటల్లో తెలంగాణ ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కానుంది. అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధమైంది. ఆదివారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుంది. మొదటి అరగంట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు, ఆ తర్వాత (మిగతా 2లో..)

# తగ్గేదేలే.. వేడుకలకు సిద్ధంగా ఉండండి

## మంత్రి కేటీఆర్ ఇంట్రెస్టింగ్ ట్వీట్



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు ఇంకా కొన్ని గంటలే మిగిలి ఉన్నాయి. ఆదివారం ఓట్ల లెక్కింపునకు అధికారులు ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. డిసెంబర్ 3వ తేదీన మొత్తం 49 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు ఉండనుంది. ఇదిలా ఉంటే ఇప్పటికే విడుదలైన ఎగ్జిట్ పోల్స్‌లో కాంగ్రెస్‌కు మద్దతుగా ఫలితాలు ఉండడంతో సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. అయితే గెలుపుపై అటు కాంగ్రెస్ ధీమాగా ఉంటే. బీఆర్ఎస్ మాత్రం గెలిచేది తామే అంటూ ధీమా వ్యక్తం చేస్తోంది. ఎగ్జిట్ పోల్స్‌లను తలకిందులు చేస్తూ డిసెంబర్ 3వ తేదీన కారు దూసుకెళ్తోందని గులాబీ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి కేటీఆర్ ఇప్పటికే మంత్రి కేటీఆర్ ఎగ్జిట్ పోల్స్ విడుదల తర్వాత ఆసక్తిర ట్వీట్ చేశారు. "చాలా కాలం తర్వాత రాత్రి కంటి నిండా నిద్రపోయాను. ఎగ్జిట్ పోల్స్ పెరగొచ్చు.. కానీ ఎగ్జాట్ ఫలితాలు మాకు శుభవార్తను చెబుతాయి" అంటూ "('ట్విటర్)లో పేర్కొన్నారు.


కేటీఆర్ ట్వీట్..

ఇదిలా ఉంటే తాజాగా ఎన్నికల ఫలితాలకు మరికొద్ది గంటలు మిగిలి ఉన్న నేపథ్యంలో కేటీఆర్ మరో ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేశారు. గన్ గురి పెడుతున్నట్లు ఉన్న ఓ ఫొటోను పోస్ట్ చేసిన మంత్రి కేటీఆర్.. 'హ్యాట్రిక్ లోడింగ్ 3.0. వేడుకలు చేసుకోవడానికి సిద్ధంగా ఉండండి' అంటూ ట్వీట్ చేశారు. దీంతో కార్యకర్తల్లో, నాయకుల్లో కేటీఆర్ జోష్ నింపారు. మరి కేటీఆర్ ధీమా వ్యక్తం చేస్తున్నట్లు బీఆర్ఎస్ మ్యాజిక్ ఫిగర్‌ను చేరుకుంటుందో లేదో తెలియాలంటే మరికొన్ని గంటలు వేచి చూడాల్సిందే.

# డిసెంబర్ 4 నుంచి పార్లమెంట్..

## సభ ముందుకు ఏడు బిల్లులు..!

ఢిల్లీ: ఈ నెల 4 నుంచి 22 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగనున్నాయి. ఈ సమావేశాల్లో ఏడు బిల్లులను ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తున్నట్లు తెలుస్తున్నది. బిల్లుల్లో జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు-2023, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ (సవరణ) బిల్లు, జాతీయ రాజధాని ప్రాంతం ఢిల్లీ చట్టాలు (ప్రత్యేక నిబంధనలు) రెండవ (సవరణ) బిల్లుతో పాటు మరికొన్ని బిల్లులు ఉన్నట్లు తెలుస్తున్నది. జమ్మూ కాశ్మీర్, పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతాల శాసనసభల్లో మహిళలకు రిజర్వేషన్లతో సెషన్స్‌లోనే ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టే ఛాన్స్ ఉంది. నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ లాస్



(ప్రత్యేక నిబంధనలు) రెండో (సవరణ) బిల్లును సైతం ప్రవేశపెట్ట నున్నది. చట్టం చెల్లుబాటును 2026 డిసెంబర్ 31 వరకు పొడిగించాలని కోరింది. తాతాల్కిలిక పన్నుల సేకరణ బిల్లు-2023, కేంద్ర వస్తువులు-సేవల పన్నులు (రెండో సవరణ) బిల్లు, సెంట్రల్ యూనివర్సిటీ (సవరణ) బిల్లు, తెలంగాణలో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, బాయిలర్స్ బిల్లు సైతం పార్లమెంట్ ముందుకు తీసుకురానున్నట్లు తెలుస్తున్నది. వీటితో పాటు ఐపీసీ, సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ యాక్ట్‌లను ఆమోదం కోసం పార్లమెంట్ ముందుకు తీసుకు వచ్చే ఛాన్స్ కనిపిస్తుంది. ప్రస్తుతం పెండింగ్‌లో 37 బిల్లు ఉండగా.. 12 వరకు చర్చించనున్నట్లు సమాచారం. ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ బిల్లుపై చర్చించనున్నట్లు తెలుస్తున్నది. అయితే, ఈ బిల్లులోని కొన్ని నిబంధనలను ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా 'కఠోరమైంది'గా పేర్కొంది. ఆగస్టులో వర్షాకాల సమావేశాల సందర్భంగా రాజ్యసభలో ప్రవేశపెట్టగా.. మూజువాణి ఓటుతో ఆమోదించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకం.. వేతనం, తొలగింపుపై కేంద్రానికి నియంత్రణను ఇచ్చే ప్రధాన ఎన్నికల కమిషనర్ మరియు ఇతర ఎన్నికల కమిషనర్ల (నియామకం, సేవా నిబంధనలు మరియు పదవీకాలం) బిల్లుపై సైతం పార్లమెంట్‌లో చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.

# డిసెంబర్ చివరి వారంలో...

# ఆల్ తెలుగు ప్రజా పార్టీ భారీ బహిరంగసభ...



విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి): అణగారిన వర్గాలకు రాజ్యాధికారం అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటైన ఆల్ తెలుగు ప్రజా పార్టీ విజయవాడ వేదికగా భారీ బహిరంగ సభను డిసెంబరు చివరి వారంలో 10 లక్షల సభ్యత్వంతో భారీ ర్యాలీతో సభ ఏర్పాటు చేస్తున్నట్లు ఆల్ తెలుగు ప్రజా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు తెలిపారు. శనివారం ఆల్‌తెలుగు ప్రజాపార్టీ విజయవాడ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ATPP ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ నమ్మి అప్పారావు వివిధ విభాగాల ప్రతినిధులు, ఎత్తున పాల్గొన్నారు. ఈ వారంలో నిర్వహించనున్న ఈ 175 కార్ల తో,సాంస్కృతిక ప్రాంతంలో భారీ సభను ఏర్పాటు వ్యాప్తంగా ఉన్న పార్టీ వివిధ

ఆల్ తెలుగు ప్రజా పార్టీ - ATPP

యాదవ్, కటికల రవి కుమార్ లతో పాటు పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు పెద్ద సందర్బంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ చివరి సభకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి బృందాలతో ర్యాలీని నిర్వహించి విజయవాడ చేస్తున్నామని వారు తెలిపారు. ఈ సభకు రాష్ట్ర సంఘాల నాయకులు,అనుబంధ సంఘాల సభ్యులు, పార్టీ కార్యకర్తలు తమ తమ వాహనాలలో బంధుమిత్రులతో, సాంస్కృతిక బృందాలతో పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు.


# సీఆర్‌పీఎఫ్ ఆధీనంలోకి నాగార్జున సాగర్



నాగార్జున సాగర్: నాగార్జున సాగర్ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దురాక్రమించిన నేపథ్యంలో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడిన విషయం తెలిసిందే. ప్రాజెక్టు 13 గేటు వరకు తమదేనంటూ ఏపీ పోలీసులు బారికేడ్లు, ముళ్ల కంచెలు వేశాయి. దీంతో తెలంగాణ పోలీసులు కూడా ప్రాజెక్టు పరిసరాల్లో భారీగా మోహరించారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు పర్యవేక్షణ బాధ్యతను కృష్ణా బోర్డు, కేంద్ర బలగాలకు అప్పగించాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదకు ఏపీ, తెలంగాణ అంగీకరించాయి. దీంతో సీఆర్‌పీఎఫ్ బలగాలు డ్యామ్‌ను తమ ఆధీనంలోకి తీసుకుంటున్నాయి. ఉదయం 5 గంటల నుంచే ఒక్కో పాయింటును స్వాధీనం చేసుకుంటున్నాయి. మధ్యాహ్నం వరకు ప్రాజెక్టును పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకోనున్నారు. కాగా, సాగర్ డ్యామ్ నుంచి కుడి కాలువకు నీటి విడుదల కొనసాగుతూనే ఉన్నది. ప్రస్తుతం 5 వేల క్యూసెక్కుల నీరు విడుదలవుతున్నది. కాగా, సాగర్ వివాదం నేపథ్యంలో కేంద్ర జలశక్తి శాఖ కార్యాలయంలో కీలక సమాశం జరుగుతున్నది. రెండు రాష్ట్రాల అధికారులతో కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి సమావేశమయ్యారు. కేంద్ర జలసంఘం, కేఆర్ఎంబీ అధికారులు నేరుగా హాజరుకాగా, ఇరు రాష్ట్రాల కార్యదర్శులు, సీఆర్‌పీఎఫ్, సీఐఎస్ఎఫ్ డీజీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. సాగర్, శ్రీశైలం డ్యాం, రిజర్వాయర్ల నిర్వహణ బాధ్యలు, వాటి పరిధిలో ఉన్న అనుబంధ ప్రాజెక్టులను కృష్ణా బోర్డుకు బదిలీచేసే అశంపై చర్చిస్తున్నట్లు సమాచారం.

# అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం..

## 6,000 మందికి ఆహ్వానాలు



అయోధ్య: యావత్తు భారతదేశం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఉత్తర్‌ప్రదేశ్ లోని అయోధ్య లో చేపట్టిన రామ మందిరం ప్రారంభోత్సవానికి రంగం సిద్ధమైంది. జనవరిలో ఈ ఆలయం భక్తులకు అందుబాటులోకి రానుంది. పది రోజుల పాటు జరిగే ప్రతిష్ఠ ఉత్సవాలు వచ్చే ఏడాది జనవరి 16న ప్రారంభమవుతాయి. ఆలయ గర్భగుడిలో రాముని విగ్రహ ప్రతిష్ఠను 2024 జనవరి 22 మధ్యాహ్నం 12.45-1.00 గంటల మధ్య నిర్వహించనున్నట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రతిష్ఠాపన మహెూత్సవానికి ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. ఇక ప్రాణప్రతిష్ఠాపన కార్యక్రమానికి మొత్తం 6,000 మంది ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ పోస్టు ద్వారా అందరికీ ఆహ్వానాలు పంపినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. పూజారులు, దాతలు సహా దేశంలోని పలువురు రాజకీయ నాయకులు సహా మొత్తం 6,000 మంది అతిథులకు ఆహ్వానాలు పంపినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా ఉన్న పలువురు పూజారులు, సాధువులే కాదు, ప్రధాని మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో సహా అగ్ర రాజకీయ నాయకులు కూడా జనవరి 22న జరిగే వేడుకల్లో పాల్గొననున్నారు. అయోధ్య సాధువులు అతిథులను సాదరంగా ఆహ్వానించనున్నారు. మరోవైపు రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జనవరి 2024లో రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో అఖండ రామాయణం, హనుమాన్ చాలీసా పారాయణాలను నిర్వహించనుందని వారు వెల్లడించారు. మరోవైపు ఆలయ నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ ఏడాది చివరికల్లా పనులు పూర్తయితాయని రామ జన్మభూమి క్షేత్ర ట్రస్ట్ ఇప్పటికే తెలిపింది.

**స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్**
SNEHA MACS | SNEHA CLUB | PAY BACK TO SOCIETY
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
SNEHA GROUP OF ORGANISATIONS 23 YEARS CELEBRATIONS

BENEFITS
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55.000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు, దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

### ఐదు రాష్ట్రాల ఫలితాల తర్వాతే..

# కాంగ్రెస్ ఫ్యూచర్ పై క్లారిటీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 2, :దాదాపు 130 ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ బీజేపీ వేవ్‌తో ఒక్కసారిగా నీరసపడిపోయింది. వరుసగా అన్ని చోట్లా అధికారం కోల్పోతూ వచ్చింది. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, కర్ణాటక మాత్రమే. మిగతా అన్ని చోట్లా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో బీజేపీ హవానే కొనసాగుతోంది. వారసత్వ రాజకీయాలు అన్న మరక చెరువుకునేందుకు ఎంత ప్రయత్నించినా అది సాధ్యపడడం లేదు. అందుకే అధ్యక్ష పదవిని మల్లికార్జున్ ఖర్గేకి అప్పగించి కొంత వరకూ తమపై ఉన్న ఆ మచ్చని తొలగించుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నించింది. అయినా సరే...ఖర్గే ఓ కీలుబొమ్మ అని ప్రచారం చేస్తున్నాయి మిగతా పార్టీలు. ఎక్కడ ఎన్నికలు జరిగినా ఎక్కడ పోటీ చేసినా చావోరేవో అని పోరాడాల్సిన పరిస్థితి వచ్చింది ఆ పార్టీకి. ఇంత కష్టకాలంలో కాంగ్రెస్‌ని ఆదుకుంది కర్ణాటక. సౌత్‌లో బీజేపీ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ ఒకే ఒక రాష్ట్రాన్ని తమ ఖాతాలో వేసుకుంది. బీజేపీతో ప్రత్యక్ష యుద్ధం చేస్తున్న సమయంలో ఈ విజయం కాంగ్రెస్‌కి ఫుల్ కిక్ ఇచ్చింది. దాదాపు పట్టు కోల్పోతోందన్న సమయంలో కర్ణాటకను గెలుచుకోవడం సానుకూల సంకేతాలిచ్చింది. అధికారంలోకి వచ్చిన తరవాత పరిపాలన ఎలా ఉంది..? ఎంత వరకూ ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నది తరవాత సంగతి. ముందైతే ఆ అధికారం సాధించుకోవడమే కీలకం. ఈ విషయంలో కాంగ్రెస్ సక్సెస్ అయింది. ఇదే సక్సెస్ ఫార్ములాని ఇకపైనా కొనసాగించాలని చూస్తోంది. ఇక్కడ మరో విషయం ముఖ్యంగా చెప్పుకోవాలి. దాదాపు ఏడాదిగా కాంగ్రెస్ పార్టీ చాలా యాక్టివ్‌గా కనిపిస్తోంది. అందుకు కారణం రాహుల్ గాంధీ. అంతకు ముందు రాహుల్ ప్రత్యక్ష రాజకీయాలపై పెద్దగా ఆసక్తి చూపించలేదన్న విమర్శలొచ్చాయి. కానీ...ఉన్నట్టుండి ఆయన తెరపైకి వచ్చారు. సీనియర్లందరూ రాజీనామాలు చేస్తున్న సమయంలోనే పూర్తి బాధ్యతలు తీసుకున్నారు. అసలు ఆయన వల్లే సీనియర్‌లు బయటకు వెళ్లిపోయారన్న వాదనలూ వినిపించాయి. కానీ రాహుల్ మాత్రం అవేవీ పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటూ వెళ్లారు. భారత్ జోడో యాత్రతో పార్టీ గ్రాఫ్ కొంత వరకూ పెంచగలిగారు. ఆ ప్రభావం కర్ణాటక ఎన్నికల ఫలితాలపై చాలా స్పష్టంగా కనిపించిందన్నది నిపుణుల విశ్లేషణ. ఇప్పుడు 5 రాష్ట్రాల ఎన్నికలు ఆ పార్టీకి మరో పరీక్ష పెట్టాయి. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మిజోరం, తెలంగాణ, రాజస్థాన్‌లో ఎన్నికలు పూర్తయ్యాయి. ఈ 5 రాష్ట్రాల్లో ఛత్తీస్‌గఢ్, తెలంగాణలో కాంగ్రెస్‌కి కాస్త పాజిటివ్ వేవ్ కనిపిస్తోందని ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. రాజస్థాన్‌లో మాత్రం అధికారం కోల్పోయే అవకాశముందని అంచనా వేశాయి. మిజోరం సంగతి పక్కన పెడితే మిగతా నాలుగు రాష్ట్రాల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందన్నది ఎగ్జిట్ పోల్స్ అంచనా. అఫ్‌కోర్స్..ఫలితాలు వస్తే తప్ప ఈ అంచనాలు నిజమా కాదా అన్నది తెలదు. కానీ ఇప్పటికి జస్ట్ అనలైజ్ చేసుకోడానికి మాత్రం ఈ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు పనికొస్తాయి. 2024 లోక్‌సభ ఎన్నికల ముందు జరిగిన అసెంబ్లీ ఎన్నికలు కావడం వల్ల ఫోకస్ మరింత పెరిగింది. సింపుల్‌గా చెప్పాలంటే కాంగ్రెస్‌కి ఇవి సెమీ ఫైనల్స్ లాంటివి. ఈ ఎలక్షన్స్‌లో కాస్త గట్టిగా నిలబడితే కానీ లోక్‌సభ ఎన్నికలకు కొంత బూస్ట్ వస్తుంది. అన్ని ఫలితాలపైనా భారీ అంచనాలే పెట్టుకుంది కాంగ్రెస్ హైకమాండ్. కాకపోతే...మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో ఏ మేరకు రాణించగలుగుతుందన్నదే ఇక్క అత్యంత కీలకం. మధ్యప్రదేశ్‌లో కొంత వరకూ బీజేపీ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది. అది కాంగ్రెస్‌కి ఏ మేరకు మేలు చేస్తుందన్నది చూడాలి. ఇక రాజస్థాన్‌లో కాంగ్రెస్ అంతర్గత కలహాలతో సతమతమైంది. ఈ కారణంగానే కొంత వరకూ నమ్మకం కోల్పోయిందన్నది పొలిటికల్ సర్కిల్‌లో వినిపిస్తున్న వాదన. 1998 నుంచి రాజస్థాన్ ఎలక్షన్ సినారియోని గమనిస్తే...కాంగ్రెస్ ఎప్పుడూ వరుసగా రెండోసారి అధికారంలోకి రాలేదు. ఈసారి గెలిస్తే మాత్రం అది సంచలనమే అవుతుంది. మధ్యప్రదేశ్‌లో షెడ్యూల్ తెగల జనాభా దాదాపు 21%గా ఉంది. అన్ని పార్టీల దృష్టి వీరిపైనే. అయితే...దేశంలో వెనకబడిన వర్గాలపై ఎక్కువగా దాడులు జరుగుతున్న రాష్ట్రంగా కొంత చెడ్డ పేరు తెచ్చుకుంది మధ్యప్రదేశ్. ఇది బీజేపీకి కొంత వరకూ నష్టం కలిగించే అవకాశముంది. ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ గట్టిగానే ప్రచారం చేసింది. ప్రభుత్వ వ్యతిరేకతనే అస్త్రంగా మలుచుకుంది. కానీ ఈ అస్త్రం పని చేసిందా లేదా అన్నది తేలాలి. తెలంగాణలోనూ కాంగ్రెస్‌కి కొంత సానుకూలత ఉన్నట్టే కనిపిస్తోంది. కేంద్రంలోని బీజేపీ సర్కార్‌ని ఢీకొట్టేందుకు దాదాపు 24 విపక్ష పార్టీలు కలిసి ఇండియా కూటమి ఏర్పాటు చేశాయి. వీటిలో కాంగ్రెస్ కీలకంగా వ్యవహరిస్తోంది. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ అన్ని పార్టీలనూ సమన్వయం చేసుకునే బాధ్యతలు తీసుకున్నారు. కాంగ్రెస్ ఈ కూటమిని లీడ్ చేస్తుందని పరోక్షంగా సంకేతాలిచ్చారు. ఒకవేళ 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌కి సానుకూలంగా ఉంటే అప్పుడు ఈ కూటమి స్ట్రాటెజీ కూడా మారిపోయే అవకాశాలున్నాయి. కాంగ్రెస్ ముందుండి మిగతా పార్టీలను నడిపించొచ్చు. కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగితే మిగతా పార్టీలూ విభేదాలు పక్కన పెట్టి పూర్తి స్థాయిలోఎన్డీయే పై పోరాడేందుకు సహకరించే అవకాశాలనూ కొట్టి పారేయలేం. ఫైనల్‌గా ఇది కాంగ్రెస్‌కే మేలు చేస్తుంది. లోక్‌సభ ఎన్నికలపైనా ఇది ప్రభావం చూపిస్తుంది. కాంగ్రెస్‌కి కావాల్సింది ఇదే. ఎదురే లేకుండా దూసుకుపోతున్న బీజేపీకి పగ్గాలు వేయాలని చూస్తోంది. ఒకవేళ లోక్‌సభ ఎన్నికల్లోనూ రాణించగలిగితే కేంద్రంలో బీజేపీకి ప్రత్యామ్నాయం తామే అని గట్టిగా ప్రచారం చేసుకోడానికీ అవకాశం వస్తుంది. ఆ అవకాశం ఈ సారే రావాలని ఆకాంక్షిస్తోంది కాంగ్రెస్ హైకమాండ్. ఇక 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌కి వ్యతిరేకంగా వస్తే ఇండియా కూటమి పరిస్థితేంటన్న ఆసక్తికర చర్చ కూడా జరుగుతోంది. అదే పరిస్థితి వస్తే కాంగ్రెస్ పార్టీకి కూటమి బాధ్యతలు అప్పగించేందుకు మిగతా పార్టీలు అంగీకరిస్తాయా లేదా అన్నదీ అనుమానమే. అప్పుడు ఎన్డీయే మరింత బలపడుతుంది. ప్రజలకు బీజేపీ తప్ప మరో ఆప్షన్ లేదన్న సంకేతాలూ వెళ్తాయి. ఇది ఆ కూటమిలోని అన్ని పార్టీలకూ నష్టం కలిగించే ప్రమాదముంది. అందుకే...చివరి వరకూ ఈ కూటమి చీలకుండా ఉంటుందా అన్నదీ ఈ 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు డిసైడ్ చేస్తాయన్నది కొందరి అనాలసిస్.

## మహిళలే.. ఓటింగ్ ..క్వీన్స్



మెదక్, డిసెంబర్ 2, :శాసనసభ సాధారణ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ లో జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల పరిధిలో గజ్వేల్ మినహా, మిగిలిన మూడు నియోజక వర్గాల్లో మహిళా ఓటర్లే ఎక్కువగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లాలోని 1151 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 9,48,664 మంది ఓటర్లకు గానూ 7,87,871 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 1,60,758 మంది ఓటింగ్ కు దూరంగా ఉన్నారు. పురుషులు 4,68,422 మంది ఓటర్లకు 3,92,014 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 76,408 మంది ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. మహిళా ఓటర్లు 4,80,166 మంది ఓటర్లు ఉండగా 3,95,816 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 84,350 మంది ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. జిల్లాలో ఇతరులు 41 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల పరధిలో అత్యధికంగా దుబ్బాక నియోజకవర్గంలో ఓటింగ్ శాతం నమోదు కాగా, సిద్దిపేట నియోజక వర్గంలో తక్కువగా ఓటింగ్ శాతం నమోదైంది.సిద్దిపేట నియోజక వర్గంలో 2,33,733 మంది ఓటర్లు ఉండగా 1,78,420 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 1,15. 346 మందికి 88,673 మంది, మహిళాలు 1,18,317 మందికి 89,710 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇతరులు 70 మందికి గానూ 37 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

గజ్వేల్ నియోజక వర్గంలో 2,74,654 మంది ఓటర్లు ఉండగా 2,31, 086 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పురుషులు 1,36,294 మందికి 1,15,892 మంది, మహిళలు 1,38,353 మందికి 1,15,191 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.హుస్నాబాద్ నియోజక వర్గంలో 2,42,177 మంది ఓటర్లకు గానూ 2,04,999 ఓటు హక్కు వినియోగించుకున్నారు. పురుషులు 1,19,761 మందికి 1,01,898 మంది, మహిళలు 1,22,412 మందికి 1,03,100 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. దుబ్బాక నియోజక వర్గంలో 1,98,100 మంది ఓటర్లకు గానూ 1,73,366 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 97,019 మందికి 85,551 మంది, మహిళలు 1,01,081 మందికి 87,815 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లాలోని 4 నియోజక వర్గాల్లో 95 మంది అభ్యర్థులు పోటీ చేయగా, వారి భవితవ్యం ప్రస్తుతం ఓట్ల రూపంలో ఈవీఎంలలో నిక్షిప్తమై ఇందూరు ఇంజనీరింగ్ కాలేజ్ స్ట్రాంగ్ రూమ్ లకు చేరింది. డిసెంబర్ 3న జరిగే ఓట్ల లెక్కింపుతో విజేతలెవరో తేలనుంది.

# సెల్ఫ్ గోల్ చేసుకున్న బీజేపీ..

కరీంనగర్, డిసెంబర్ 2,:తెలంగాణ రాష్ట్రంలో హోరాహోరీగా జరిగిన ఎన్నికలు చిన్న చిన్న సంఘటనలు మినహాయించి ప్రశాంతంగానే కొనసాగాయి. ప్రధాన రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలపై బోలెడు ఆశలు పెట్టుకున్నాయి. మూడోసారి అధికారంలోకి రావాలని బీఆర్ఎస్, ఎలాగైనా బీఆర్ఎస్ ను గద్దె దించాలని కాంగ్రెస్, బీజేపీలు కంకణం కట్టుకొని మరీ ఎన్నికల పోరులో తలపడ్డాయి. ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్ర ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుని తమ తీర్పును ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. ప్రస్తుతం స్ట్రాంగ్ రూంలో ఈవీఎంలలో ఓటరు తీర్పు భద్రపరచబడి ఉంది. అయితే ఎన్నికల పోలింగ్ తర్వాత వచ్చిన ఎగ్జిట్ పోల్స్ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశాయి. మొత్తం 20 ఎగ్జిట్ పోల్స్ లో 17 ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీదే ఆధిక్యమని తేల్చి చెప్పాయి. కొన్ని ఎగ్జిట్ పోల్స్ హంగ్ వస్తాయని చెప్పినప్పటికీ, మొత్తంగా కాంగ్రెస్ పార్టీ దూకుడును చూపించిందని తేల్చాయి. ఇదే సమయంలో బిజెపి పరిస్థితి పైన కూడా ఆసక్తికర చర్చ జరుగుతుంది. బిజెపి చేసిన స్వయంకృత అపరాధం వల్లే తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకోలేకపోతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బండి సంజయ్ తెలంగాణా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఉన్నట్టు తర్వాత పార్టీ లేదని అంటున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ కి పార్టీ పగ్గాలు అప్పగించిన సమయంలో ఓ రేంజ్ లో బిజెపి, తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదిగిందని, కానీ ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా బండి సంజయ్ ను తొలగించడం వల్ల, ఆ స్థానంలో కిషన్ రెడ్డికి పట్టం కట్టడం వల్ల తెలంగాణలో బిజెపి దెబ్బతిందని చర్చ జరుగుతుంది. బండి సంజయ్ ఎన్నికల సమయంలో కూడా తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా కొనసాగితే, పార్టీ శ్రేణుల్లో జోష్ ఉండేదని, అలాగే కెసిఆర్ ను టార్గెట్ చేయడంలో బండి సంజయ్ చాలా బాగా సక్సెస్ అయ్యే వారని ప్రజలు చర్చిస్తున్నారు. బండి సంజయ్ ను మార్చి బిజెపి స్వయంకృత అపరాధం చేసిందని, దాని ఫలితంగానే తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం బిజెపి మూడవ స్థానంలో ఉందని చెబుతున్నారు.

బీజేపీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో 'దిక్కు'ల ప్రయోగం నడుస్తోందట. పార్టీ రాష్ట్ర అధినాయకత్వం ఈ 'దిశా'నిర్దేశం చేస్తున్నట్లు తెలుస్తోంది. రాకపోకలకు సంబంధించి వాస్తు రీత్యా ప్రధాన ద్వారాలు మార్చడం ద్వారా పార్టీ పరిస్థితిని మెరుగుపరచాలని నాయకత్వం భావిస్తోందని సమాచారం. ఆ వాస్తు ప్రణాళికలో భాగంగానే ప్రధాన కార్యాలయంలో పలు మార్పులు జరిగాయని చెప్తున్నారు. అందుకే ఇటీవలే పార్టీ ప్రధాన కార్యాలయంలో తూర్పు ద్వారం నుంచి రాకపోకలు నిలిపేశారట. కొత్త నమ్మకం ప్రకారం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో తూర్పు ద్వారాన్ని బీజేపీ మూసేసింది. పోలింగ్ నుంచి ఫలితాల ప్రకటన వరకు తూర్పు ద్వారం మూసేయాలన్న రాష్ట్ర నేతల ఆదేశాల మేరకు సిబ్బంది దాన్ని క్లోజ్ చేశారు. అక్కడ రాకపోకలను ఆపేసి ఉత్తర ద్వారం నుంచే కొనసాగించాలని పార్టీ నిర్ణయించింది. ఈ వాస్తు ప్రయోగం సానుకూల ఫలితాన్నిస్తుందని పార్టీ అగ్రనేతలు ఆశిస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటికే పోలింగ్ సరళి అనుకూలంగా ఉందని బీజేపీ అగ్రనేతలు ధీమా వ్యక్తంచేస్తున్నారు. అన్నీ కలిసొస్తే ప్రభుత్వ ఏర్పాటులో కమల దళం కీలకంగా మారుతుందని వారు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. 35 సీట్ల వరకూ కచ్చితంగా బీజేపీ కచ్చితంగా గెలిచే అవకాశాలున్నాయని పలువురు అగ్రనేతలు నమ్మకంగా చెప్తున్నారు. మరి ఆ పార్టీ వాస్తు వ్యూహం ఫలించి, ఉత్తర దిశ కలిసొస్తుందేమో ఎన్నికల ఫలితాల రోజు చూడాలి.

# హంగ్ పైనే ఆశలన్నీ...!

హైదరాబాద్, డిసెంబర్ 2, :తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ పెరుగుతోంది. మెజార్టీ సర్వే సంస్థలు కాంగ్రెస్‌కు పట్టం కట్టినా.. బీఆర్ఎస్ ఈ సర్వే అంచనాలతో ఏకీభవించడం లేదు. పోలింగ్ శాతం గతం కంటే తగ్గటంతో కాంగ్రెస్ కూడా చివరి నిమిషంలో అలర్ట్ అవుతోంది. ఇదే సమయంలో బీజేపీకి వచ్చే సీట్లు కీలకం కానున్నాయి. హంగ్ వస్తే ఎవరు ఎవరికి మద్దతు ఇస్తారు.. సంకీర్ణ సర్కారులో సీఎం అయ్యేది ఎవరు అన్న చర్చ మొదలైంది. మరోవైపు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తెరవెనుక రాజకీయం మొదలు పెట్టాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోరు హోరాహోరీగా సాగింది. అధికారంపైన బీఆర్ఎస్, కాంగ్రెస్ చివరి నిమిషం వరకు ధీమా వ్యక్తం చేశాయి. కానీ, మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్‌కే మద్దతుగా నిలిచాయి. కొన్ని బీఆర్ఎస్‌కు ఛాన్స్ ఉందని అంచనా వేశాయి. ఇక ఒకటి రెండు సర్వేలు హంగ్‌కు కూడా అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చాయి. పోలింగ్ పూర్తి కాకుండా ఎగ్జిట్ పోల్స్ రావటం.. రాత్రి వరకు పోలింగ్ జరగడం.. గతం కంటే పోలింగ్ శాతం తగ్గడం.. తదితర అంశాలు ఇప్పుడు ఆసక్తికంగా మారాయి. హంగ్‌పై చర్చకు దారితీశాయి.బీఆర్ఎస్‌కు మెజారిటీ వస్తే కేసీఆర్ సీఎం అవుతారు. కాంగ్రెస్‌కు మెజారిటీ వస్తే రేవంత్‌రెడ్డి లేదా భట్టి విక్రమార్క లేదా జానారెడ్డి, కోమటి రెడ్డి వెంకటరెడ్డిలో ఎవరో ఒకరు సీఎం అవుతారు. మరి హంగ్ వస్తే సీఎం ఎవరు అన్నది కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. తెలంగాణలో హంగ్ అవకాశం ఉందని తుది పోలింగ్ శాతం తరువాత చర్చ మొదలైంది. సీఎన్ఎన్ ఎగ్జిట్ పోల్స్ ప్రకారం కాంగ్రెస్ 56, బీఆర్ఎస్ 48 సీట్లు సాధిస్తుంది. అదే సమయంలో బీజేపీ 10, ఎంఐఎం 6 సీట్లు దక్కించుకొనే అవకాశం ఉందని అంచనా వేసింది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారం దక్కించుకోవటానికి కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్‌లో ఎవరికి వచ్చినా వాళ్లదే అధికారం.కానీ, మ్యాజిక్ ఫిగర్‌కు కొద్దిగా దూరంగా ఏ పార్టీ నిలిచినా.. తెలంగాణ రాజకీయం కొత్త టర్న్ తీసుకోవటం ఖాయం. అధిక స్థానాలు సాధించిన పార్టీకి ప్రభుత్వ ఏర్పాటుకు తొలి అవకాశం ఇస్తారు. ఆ సమయంలో పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సంఖ్య నిరూపించుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచే మరో పార్టీ కనిపించటం లేదు.కాంగ్రెస్‌కు అంచనా వేస్తున్నట్లుగా 60 లోపు సీట్లు వస్తే రాజకీయం మారటం ఖాయం. బీఆర్ఎస్‌కు ఎంఐఎం మద్దతు ఖాయమనేది అందరికీ తెలిసిన విషయమే. అయితే, ఇప్పుడు ఎంఐఎం కంటే బీజేపీకి ఎక్కువ సీట్లు వస్తాయని అంచనా వేస్తున్నారు. అదే జరిగితే బీఆర్ఎస్‌కు మద్దతు అవసరమైతే ఎంఐఎం, బీజేపీలో ఇద్దరి నుంచి మద్దతు కోరే అవకాశం ఉంటుంది. అయితే ఎంఐఎం, బీజేపీ రెండు పార్టీలు ఒకే కూటమిలో ఉండే అవకాశం ఉండదు. దీంతో, బీజేపీ బయట నుంచి బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చేందుకు ముందుకు వస్తుందనే తెలుస్తోంది. బీఆర్ఎస్ ? బీజేపీ రెండు పార్టీల లక్ష్యం కాంగ్రెస్ కావటంతో బీజేపీ మద్దతుపై చర్చ జరుగుతోంది. ఇక ఎంఐఎం నేరుగా మద్దతు ఇవ్వకపోయినా..పరోక్షంగా సహకరించే అవకాశం ఉంది. ఈ నెల 3న వెల్లడయ్యే తుది ఫలితాల్లో ఏ పార్టీకి పూర్తి మెజార్టీ రాకపోయినా..తెలంగాణ రాజకీయం మరింత ఉత్కంఠగా మారడం ఖాయం

## రాష్ట్రస్థాయి అండర్ 17 ఖో ఖో పోటీలకు ఎంపికైన మాటూరు హైస్కూల్ విద్యార్థిని మేడిశెట్టి మహాలక్ష్మి



మధిర రూరల్ డిసెంబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగినటువంటి జిల్లా స్థాయి ఖో ఖో సెలక్షన్ పోటీలలో మధిర మండలం మాటూరు హైస్కూల్ విద్యార్థిని లిమేడిశెట్టి మహాలక్ష్మిలి అండర్ 17 విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ చెరుపల్లి శ్రీహరి తెలిపారు ఈ విద్యార్థిని గత సంవత్సరం జరిగినటువంటి జాతీయస్థాయి ప్రతిభా ఉపకార వేతనాల పరీక్ష ఎన్.ఎం.ఎం.ఎస్ లో ఎంపిక కావడం జరిగిందని తెలియజేస్తూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు స్వేచ్ఛాయుత వాతావరణంలో అన్ని రంగాలలో ప్రతిభ చూపుతున్నారని హెచ్ ఎమ్ శ్రీ హరి తెలిపారు క్రీడల్లో విద్యార్థులను చక్కగా తీర్చి దిద్దుతూ ప్రత్యేక శిక్షణ అందిస్తూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యేలా కృషి చేస్తున్న పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని గుంటుపల్లి రమాదేవిని, విద్యార్థిని మేడిశెట్టి మహాలక్ష్మికి గ్రామ సర్పంచ్ మేడిశెట్టి లీలావతి, ఎంపిటిసి అడపాల వెంకటేశ్వర్లు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మేడిశెట్టి రామకృష్ణారావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ అద్వర్యంలో వితరణ వితరణ..





వైరా, డిసెంబర్ 2 (ప్రజాపాలన న్యూస్): గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి గారి అద్వర్యం లో వైరా మండలం విప్పలమడకకు చెందిన బిటెక్ చదువుతున్న లీలా క్రిష్ణ ప్రసాద్ కు లాప్టాప్ అందించారు. ఈ కార్యక్రమం లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ గారు మాట్లాడుతూ దాతలను అభినందించారు లయన్స్ విద్యా ట్రస్ట్ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత ఉన్నత విద్యకై లాప్టాప్ అందించాము అని తెలిపారు ఈ కార్యక్రమం లో కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు తోటకూర శ్రీకాంత్ పారుపల్లి కృష్ణారావు గంగవరపు కిషన్ వుయ్యూరు రామకృష్ణ గోపి పాల్గొన్నారు.

## మంత్రులకు... ఇబ్బంది పరిస్థితులేనా..?

హైదరాబాద్, డిసెంబర్ 2,:తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు ముగిశాయి. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు కూడా వచ్చాయి. ఆదివారం నాటికి ఎవరు అధికారంలోకి వస్తారని తేలుతుంది. కానీ మెజారిటీ సర్వే సంస్థలు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రకటించాయి. సహజంగా కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు ఉత్సాహం ఉరకలెత్తుతోంది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కూడా సంబరాలు జరుపుకోవాలని శ్రేణులకు సూచించారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడుతుందని చెబుతున్నారు. సరే ఎగ్జిట్ పోల్స్ వారి పార్టీకి అనుకూలంగా ఉన్నాయి కాబట్టి ఆయన అలా మాట్లాడుతున్నారు అనుకోవచ్చు. కానీ ఈ సమయంలో ఎగ్జిట్ పోల్స్ సంస్థలు కొన్ని కీలక విషయాలు వెల్లడించాయి. ఇందులో కొందరు మంత్రులు ఓడిపోయే అవకాశం ఉందని కుండబద్దలు కొట్టాయి. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న సబితా ఇంద్రారెడ్డి తన సమీప భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శ్రీరాములు యాదవ్ నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొంటున్నారు. ఈ స్థానంలో అనూహ్యమైన ఫలితం రావచ్చని ఎగ్జిట్ పోల్స్ సంస్థలు అంచనా వేస్తున్నాయి. 2018 లో ఎన్నికల్లో సబితా ఇంద్రారెడ్డి ఇక్కడి నుంచి పోటీ చేశారు. అప్పుడు ఆమె కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయం సాధించారు. ఆ తర్వాత ఆమె భారత రాష్ట్ర సమితిలోకి వెళ్లిపోయారు. ఇక ఉమ్మడి పాలమూరు జిల్లాలో మహబూబ్ నగర్ స్థానం నుంచి శ్రీనివాస్ గౌడ్ పోటీ చేస్తున్నారు. గత రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఆయన గెలుపొందారు. అయితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాసరెడ్డి నుంచి ఈయన గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. ఈ స్థానంలో కూడా అనూహ్యమైన ఫలితం రావచ్చని పలు సంస్థలు చెబుతున్నాయి. శ్రీనివాస్ గౌడ్ సోదరుడు ఈ జిల్లాలో పలు వివాదాల్లో తల దూర్చారని తెలుస్తోంది. అదే మంత్రికి ప్రతి బంధకంగా మారిందని అక్కడి ప్రజలు అంటున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గం నుంచి భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దయాకర్ రావు పోటీ చేస్తున్నారు. ఇక్కడ ఈయన స్థానిక కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొంటున్నారని.. అద్భుతం జరిగితే తప్ప ఆయన గెలిచే అవకాశం లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. పలు పోల్ సంస్థలు కూడా ఇదే విషయాన్ని వెల్లడించాయి. అయితే తన రాజకీయ ఆరంగేట్రం నుంచి ఇప్పటివరకు ఓటమి అనేది లేని ఎమ్మెల్యేగా దయాకర్ రావుకు పేరు ఉంది. పైగా అంతటి తెలంగాణ ఉద్యమ సమయంలోనూ ఆయన టిడిపి ఎమ్మెల్యేగా, ఎంపీగా విజయం సాధించారు.. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఆయన భారత రాష్ట్ర సమితిలోకి వెళ్లారు..ఇక నిర్మల్ స్థానం నుంచి పోటీ చేస్తున్న దేవాదాయ శాఖ మంత్రి, భారత రాష్ట్ర సమితి అభ్యర్థి ఆల్లోల ఇంద్రకరణ్ రెడ్డి స్థానిక బిజెపి అభ్యర్థి మహేశ్వర్ రెడ్డి నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొంటున్నారు. ఇక్కడ కూడా అనుహ్యమైన ఫలితం వస్తుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని వనపర్తి నుంచి పోటీ చేస్తున్న భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కూడా తన సమీప ప్రత్యర్థి నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొంటున్నట్టు తెలుస్తోంది.

# కౌంటింగ్‌కు సర్వం సిద్ధం..

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో డిసెంబర్ 2, ప్రజాపాలన :శాసనసభ నియోజకవర్గ సాధారణ ఎన్నికలు–2023లో భాగంగా ఈ నెల 3వ తేదీన జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ ప్రక్రియ కొరకు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం కౌంటింగ్ కేంద్రంలో జరుగుతున్న ఏర్పాట్లను కౌంటింగ్ పరిశీలకులు మేజర్ సిద్దలింగయ్య ఎస్. హైర్ మత్, బెల్లంపల్లి రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి. రాహుల్, జిల్లా అదనపు పాలనాధికారి (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాములు, చెన్నూర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సిడాం దత్తుతో కలిసి పరిశీలించడంతో పాటు కౌంటింగ్ సూపర్వైజర్లు, సూక్ష్మ పరిశీలకులు, సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నేపథ్యంలో నవంబర్ 30వ తేదీన పోలింగ్ జరిగిందని, ఈ నెల 3న జరగనున్న కౌంటింగ్ ప్రక్రియ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద కేంద్ర బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గానికి 21 రౌండ్ల లెక్కింపు ఉంటుందని, ప్రతి టేబుల్ కు ముగ్గురు సిబ్బంది చొప్పున 14 టేబుల్లు ఏర్పాటు చేయడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ కొరకు అదనంగా 4 టేబుల్లు ఏర్పాటు చేశామని, మంచిర్యాల నియోజకవర్గంలో 64 మంది సిబ్బందిని కౌంటింగ్ కొరకు నియమించడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గానికి 17 రౌండ్ల లెక్కింపు ఉంటుందని, ప్రతి టేబుల్ కు ముగ్గురు సిబ్బంది చొప్పున 14 టేబుల్లు ఏర్పాటు చేయడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ కొరకు అదనంగా 2 టేబుల్లు ఏర్పాటు చేశామని, 100 మంది సిబ్బందిని కౌంటింగ్ కొరకు నియమించడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గానికి 17 రౌండ్ల లెక్కింపు ఉంటుందని, ప్రతి టేబుల్ కు ముగ్గురు సిబ్బంది చొప్పున 14 టేబుల్లు ఏర్పాటు చేయడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ కొరకు అదనంగా 2 టేబుల్లు ఏర్పాటు చేశామని, 63 మంది సిబ్బందిని కౌంటింగ్ కొరకు నియమించడం జరిగిందని, ఈ క్రమంలో కౌంటింగ్ కొరకు సుమారు 300 మంది సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తం ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల తరఫున నియమించబడిన ఏజెంట్ల సమక్షంలో పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రము వద్ద కేంద్ర బలగాలతో బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని, అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఈ నెల 3వ తేదీ ఉదయం 6 గంటల నుండి 144 సెక్షన్ అమలులో ఉంటుందని, భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సంబంధిత ఫోటో గుర్తింపు కార్డు ఉన్న వారికి మాత్రమే కౌంటింగ్ కేంద్రం లోనికి అనుమతి ఉంటుందని తెలిపారు. మొబైల్ తో పాటు నిషేధిత వస్తువులు, పరికరాలు కౌంటింగ్ హాల్ లోనికి అనుమతించడం జరగదని తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల తరఫున నియమించబడిన ఏజెంట్లు కౌంటింగ్ సిబ్బందికి సహకరించాలని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ఐ అండర్ 17 క్రికెట్ పోటీలకు వాసవి పాఠశాల విద్యార్థి

### ప్రిన్సిపాల్ సుబ్బ మహేష్ రావు




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సురేష్ చారి, డిసెంబర్ 02) : ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని వాసవి పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి సుబ్బ సూర్య తేజ ఎస్జీఎఫ్ఐ ఎస్జీఎఫ్ అండర్ 17 క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సుబ్బా మహేశ్వర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో 2 వ తేదీన అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా మైదానం లో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ 17 క్రికెట్ పోటీల్లో అదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నాలుగు జట్లతో పోటీ లో పలుగొనడం జరిగిందని. ఇందులో అదిలాబాద్ మొదటి స్థానం, కూమ్రం భీం ఆసిఫాబాద్ రెండవ స్థానంలో నిలిచిందన్నారు. ఆసిఫాబాద్ పట్టణంలోని వాసవి పాఠశాల విద్యార్థి సుబ్బ సూర్య తేజ బోలింగ్ లో ఉత్తమ ప్రదర్శనతో రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ఐ అండర్ 17 క్రికెట్ పోటీలో ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. సుబ్బ సూర్య తేజ ను ప్రిన్సిపాల్ మహేశ్వర్ రావు, వ్యాయామ ఉపాధ్యాయుడు సాయి,యాజమాన్య, ఉపాధ్యాయులు అభినందించారు.

## దక్షిణ భారత సైన్స్ డ్రామా పోటీల్లో మోడల్ విద్యార్థులు

### ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 3 (ప్రజాపాలన,ప్రతినిది) : జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు దక్షిణ భారత సైన్స్ డ్రామా పోటీల్లో పాల్గొన్నట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ శనివారం తెలిపారు. బెంగుళూర్ లోని విశ్వేశ్వరయ్య టెక్నాలజికల్ మ్యూజియం వద్ద నవంబర్ 23 నుండి 25 వరకు నిర్వహించిన సైన్స్ డ్రామా ఫెస్టివల్లో పాల్గొన్న మోడల్ స్కూల్ విద్యార్థులు "మిల్లెట్స్ – ది సూపర్ ఫుడ్" అంశంపై డ్రామా ప్రదర్శించారు. ఈ పోటీలకు సైన్స్ ఉపాధ్యాయుడు జాడి ప్రవీణ్ మార్గదర్శకం చేయగా, స్క్రిప్ట్ వర్క్ ను పాఠశాల టిజిటి కామ్రేడ్ శోభ చేశారు. ఈ నాటకంలో విద్యార్థులు కొండు అక్షిత, ముంజం అక్షిత, మనస్విని, బండ నేత్ర, సామల వేదాక్షర, గుండేటి భవన, మానేం అక్షిత, జంజిరాల పల్లవి, లు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల నుండి రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటి దక్షిణ భారత స్థాయిలో ప్రాతినిధ్యం వహించడం పట్ల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎంఎస్సి కమిటీ విద్యార్థులను, డ్రామా డైరెక్టర్ ప్రవీణ్, స్క్రిప్ట్ రైటర్ శోభాను అభినందించారు

# అప్పుడే సీఎం పంచాయితీ షురూ...

హైదరాబాద్, డిసెంబర్ 2,:తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. పోలింగ్ పూర్తయింది. అధిక ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు ఇస్తున్నాయి. కానీ కొన్ని హంగ్ ను అంచనా వేస్తున్నాయి. అందుకే ఫలితాలు ఎలా వస్తే ఎలా స్పందించాలన్న దానిపై ముందుగానే అన్ని రాజకీయ పార్టీలు ప్లాన్ బీ రెడీ చేసుకుంటాయి. అదీ తేడా కొడితే ఏం చేయాలన్నదానిపై ప్లాన్ సీ కూడా రెడీ చేసుకుంటాయి. బీఆర్ఎస్‌కు ఓ ప్లాన్ ఉంది. బీఆర్ఎస్ వెనుక కావాలనుకుంటే.. బీజేపీ, మజ్లిస్ ఉంటాయి. మరి కాంగ్రెస్ కు ప్లాన్ బీ ఉందా ? సింపుల్ మెజార్టీ వస్తే కాంగ్రెస్ లో ముఖ్యమంత్రి అభ్యర్థులు సైలెంట్ గా ఉంటారా ?. కాంగ్రెస్ పార్టీకి మెరుగైన ఫలితాలు వస్తాయన్న నమ్మకం ఏర్పడింది. కానీ 61 సీట్లు వస్తే కాంగ్రెస్ గెలిచినట్లే కానీ ఓడిపోవడానికి ఎక్కువ అవకాశం ఉంది. ఎందుకంటే కాంగ్రెస్‌లో సీఎం అభ్యర్థులు ఎక్కువ మరి. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నుంచి సీఎం అభ్యర్థులం మేమే అనే ప్రకటనలు కనీసం అరడజన్ మంది నేతల నుంచి వచ్చాయి. రేవంత్ రెడ్డి సీఎం రేసులో ఫ్రంట్ రన్నర్ గా ఉంటారు. ఆ తర్వాత దళిత కోటాలో మల్లు భట్టి విక్రమార్క్ కూడా ఉన్నారు. ఆయన పాదయాత్ర కూడా చేశారు. ఇక కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా సోనియా గాంధీ తననే సీఎంను చేస్తారని కాంగ్రెస్ లో తన కంటే సీనియర్లు ఎవరూ లేరన్నారు. మరికొంత మంది నేతలు కూడా ఉన్నారు. ముఖ్యంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యమంత్రి పదవి కోసం తాను చేయాల్సినదంతా చేస్తారు. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ చాన్స్ రాదని ఆయనకు తెలుసు. భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తమకు ప్లాన్ బీ ఉందని ఆయన పరోక్షంగా చెబుతున్నారు. కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆయన గట్టిగా చెబుతున్నారు. ఈ నమ్మకం వెనుక ఉన్న కారణం గెలిచే ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు నుంచి తమ వద్దకు వస్తారన్న నమ్మకమే కావొచ్చని అంచనా వేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీకి అన్ని ఎగ్జిట్ పోల్స్ లో కనీసం 40 నుంచి యాభై సీట్లు ఇచ్చారు. అంటే ప్రభుత్వ ఏర్పాటుకు మహా అయితే ఓ పది, పదిహేను స్థానాల లోటు ఏర్పడవచ్చు. తెలంగాణ అసెంబ్లీలో మొత్తం 119 సీట్లు ఉన్నాయి. సాధారణ మెజార్టీ రావాలంటే 60 అసెంబ్లీ స్థానాలు సాధించాల్సి ఉంటుంది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితికి ప్రత్యేకమైన అడ్వాంటేజ్ ఉంది. ఆ పార్టీకి 60 సీట్ల అక్కర్లేదు. 53 సీట్లు సాధిస్తే.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. ఎందుకంటే.. మజ్లిస్ పార్టీ బీఆర్ఎస్‌కు ఏకపక్షంగా మద్దతు పలుకుతుంది. అంటే బయట నుంచి కొంత మంది మద్దతు పొందితే ప్లాన్ బీ అమలు చేయవచ్చు. కాంగ్రెస్ పార్టీని అధికారం చేపట్టనివ్వకూడదన్నది బీజేపీ లక్ష్యం. అందు కోసం బీఆర్ఎస్ పార్టీతో కలవడానికి లేదా ఆ పార్టీకి ఏ రకంగా అయినా సహకరించడానికి సిద్ధంగా ఉంటుంది. బీజేపీకి కొన్ని ఎగ్జిట్ పోల్స్ పది వరకూ ఇచ్చాయి. కొన్ని నాలుగైదు సీట్లు ఇచ్చాయి. మజ్లిస్ కన్నా ఎక్కువ సీట్లు వస్తే బీఆర్ఎస్ తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగితే.. ఆ రెండు పార్టీలు కలిసే చాన్స్ ఉంటుంది. బీజేపీ ప్లాన్ కూడా అదే అని ఇప్పటికే ఓ క్లారిటీ ఉంది. మజ్లిస్, బీజేపీతో కలిసినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేని సందర్భంలో బీఆర్ఎస్ ముందున్న ఒకే ఒక్క దారి కాంగ్రెస్ పార్టీని చీల్చడం. ఇప్పటికే రెండు సార్లు సీఎం కేసీఆర్ .. కాంగ్రెస్ ఎల్పీని బీఆర్ఎస్ లో విలీనం చేసుకున్నారు. అయితే అప్పట్లో కాంగ్రెస్ బలం పరిమితంగా ఉంది కాబట్టి అది సాధ్యమయింది. ఇప్పుడు సాధ్యమవుతుందా అంటే.. కాంగ్రెస్ లో రేవంత్ రెడ్డి వ్యతిరేకుల్ని చేరదీయడం ద్వారా సాధ్యమవుతుందని అంచనా వేస్తున్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ బలోపేతం కావడంలో కీలక నేత. ఇప్పుడు మెజార్టీ వస్తే హైకమాండ్ కూడా .. ఆయనకే సీఎం పదవి ఇస్తుంది. పార్లమెంట్ ఎన్నికల్లో విజయం వారికి కీలకం. అయితే రేవంత్ రెడ్డి కింద మేము పని చేయడం ఏమిటి అన్న భావనలో కాంగ్రెస్ పార్టీ సీనియర్లు ఉంటారు. ముఖ్యంగా కోమటిరెడ్డి అదే భావనను చాలా సార్లు వ్యక్తం చేశారు. తానే కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నని.. తనను కాదని ఎవరికీ సీఎం పదవి ఇచ్చే అవకాశం లేదంటున్నారు. అలా కాదంటే.. తనతో ఉన్న ఆరేడుగురు ఎమ్మెల్యేతో ఆయన తన దారి తాను చూసుకోవచ్చు. ఇతర సీనియర్ల పరిస్థితి కూడా అదే కావొచ్చు. అందుకే తెలంగాణ ఫలితాల్లో సాధారణ మెజార్టీ వచ్చినా అసలు పరీక్ష కాంగ్రెస్ పార్టీకే ఎదురవుతుంది. తెలంగాణ ప్రజలు ఇప్పటి వరకూ అస్పష్టమైన తీర్పు ఇవ్వలేదు. ఈ సారి కూడా అలాగే తీర్పు ఇచ్చినా కాంగ్రెస్ లో గెలిచే వారిపైనే సందేహాలు ఉన్నాయి. దీనికి గత చరిత్రే కారణం.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం


ఆదివారం 03, డిసెంబరు 2023

# ఆధునికత వైపు ఆదివాసీల భక్తితత్వం!

విలక్షణమైన జీవనం మాదిరిగానే, విలక్షణమైన ఆచార సంస్కృతులకు చిరునామదారులు ఆదివాసులు. మూల సంస్కృతి ఆచారాలను పాటిస్తూనే కాలానుగుణంగా వస్తున్న ఆధునిక మార్పుల్లో భాగస్వాములవుతున్నారు. ఆధ్యాత్మికత, భక్తి భావానికి గల భేదాలు తెలియని ఈ గిరిజనులకు తెలిసిందల్లా నమ్మకంతోముడిపడ్డ భక్తి మాత్రమే. దానినే ఆచరిస్తారు. వారికి గల సాధారణ పరిజ్ఞానం, మౌఖిక సాహిత్యం వల్ల, ఆధ్యాత్మిక చింతనలు, పునర్జన్మలు, ముక్తి మార్గాలు వారికి తెలియదు. బతికినన్ని రోజులు ఆరోగ్యంగా, ఆనందంగా, ఉల్లాసంగా జీవించడం మాత్రమే వారికి అవసరం. వారికి గల నిండైన కృతజ్ఞత, విశ్వాసాల సాక్షిగా నిరాకారులైన వారివారి కుల, గ్రామ దేవర్లతో పాటు వారి వారి ఇలవేల్పులైన నాగోబా, జంగుబాయి, పెర్సపెన్, మేడారం సమ్మక్క సారక్క, గుంజేడు ముసలమ్మ వంటి దైవాలను గౌరవించుకుంటూ మొక్కులు చెల్లించుకుని జీవిస్తుంటారు. వారికి వ్రతాలు, నోములు, పూజలు, మంత్రాలు తదితర వాటితో అవసరం లేదు. వాటిని ఆచరించి అంతులేని పుణ్యం, సంపదలు రావాలని వారు కోరుకోరు. వాటి అవసరం కూడా వారికి లేదు. అనారోగ్యం పాలైతే తెలిసిన మూలిక వైద్యం చేసుకోవడం మనోధైర్యం కోసం వారాంతపు దేవర్ల దగ్గరకు వెళ్లి ఆ పూనకం దేవర్లు చెప్పే, చేసే ధైర్యపు మాటలు చర్యలు ద్వారా మనోధైర్యం పెంచుకొని జబ్బుల బారి నుండి బయటపడుతుంటారు. పంటలు బాగా పండాలని కోరుకుంటారు. పంటలు బాగా పండాయని కృతజ్ఞతతో వారి దేవర్లకు ధాన్యం, ఇప్పసారా, మాంసాహారపు మొక్కులు వంటి వాటిని తీర్థంగా సమర్పించుకుంటారు. ఒక రకంగా గిరిజనుల భక్తి భావనలో కేవలం నమ్మకం, కృతజ్ఞతలు తప్ప ప్రతిఫలాపేక్ష ఏమాత్రం ఉండదు. ఇది ఒకనాటి గిరిజనుల భక్తి భావనల తీరు. అయితే, నేటి ఆధునిక కాలంలో వస్తున్న మార్పుల్లో భాగంగా వీరి భక్తి విధానాలలో మార్పులు వస్తున్నాయి. గిరిజనులలో సంస్కారం, దేశభక్తి, దైవభక్తి పెంపొందించే క్రమంలో వనవాసీ కళ్యాణ పరిషత్ తదితర స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఆధునిక దైవాలైన శ్రీరాముడు, ఆంజనేయులు, గణపతి, అయ్యప్పలను పూజిస్తున్నారు. మాల ధారణలు, దీక్షలు మొదలు పెట్టారు. మొదట జంగుబాయి, సమ్మక్క మాల ధారణ దీక్షలకే పరిమితం అయిన వీరు గిరిజనేతరులతో కలిసి, విడివిడిగా కూడా ఈ సంఘటిత భక్తి కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారు. అందులో భాగంగానే ఇటీవల గిరిజన గ్రామాల్లో విరివిగా గణేష్ మండపాలు వెలిశాయి. గ్రామస్థులంతా చందాలు వేసుకుని పూర్తి ఆధునిక పద్ధతుల్లో పూజలు నిర్వహించారు. నవరాత్రులు మొత్తం పూజలు చేసే ఆర్థిక స్తోమత లేక మూడు లేదా ఐదు రాత్రులతో ముగించి నిమజ్జన చేయడం. అనంతరం సామూహిక అన్నప్రసాదం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే, నిమజ్జన శోభా యాత్రల్లో మాత్రం తమదైన డోలు వాయిద్యం, నృత్యాలతో గిరిజన సాంప్రదాయపు ఊరేగింపులు నిర్వహిస్తూ తమ గిరిజన సంస్కృతిని చాటుకోవడం విశేషం. ఇదే క్రమంలో సంక్రాంతి నాడు శ్రీరామ భజన చేస్తూ గిరిజన గ్రామాల్లో పల్లకి సేవలు చేస్తున్నారు. సమీప ప్రాంతాల్లో జరిగే శివరాత్రి నాటి శివ కళ్యాణం, హెూలీకి జరిగే వెంకటేశ్వర కళ్యాణం, శ్రీరామ నవమి నాటి సీతారామ కళ్యాణం, నరసింహ జయంతికి జరిపే నరసింహ కళ్యాణం, భద్రాచలం రామాలయంలో శబరిస్మృతి యాత్ర వంటి వివిధ తీర్థాలకు గిరిజనులు అధిక సంఖ్యలో వెడుతున్నారు. గిరిజనుల్లో అధికంగా సామూహిక కార్యక్రమాలు, ప్రయాణాలు వుంటాయి. మద్యపాన వ్యసనం నుండి దూరమయ్యే సదుద్దేశంతోను, సాధారణ ఆరోగ్య కోసం, గిరిజన యువత అధికంగా మాలధారణ దీక్షలు చేపడుతున్నారు. అంజన్న మాల ధారణల వారి సంఖ్య అధికంగా ఉండగా, తరువాత క్రమంలో అయ్యప్ప, దుర్గమ్మ, శ్రీరామ దీక్షదారులు వుంటున్నారు. మరోవైపు విశ్వాస నిధులైన గిరిజనుల్లో కొందరు ఆర్థిక వెసులుబాటు, అనారోగ్యాల నుంచి స్వస్థత పొందే క్రమంలో ప్రభువు సేవకులైన పాస్టర్ల మాటలకు బందీలై చర్చిలకు వెళుతున్నారు. పాస్టర్ల ఆర్థిక పురోభివృద్ధి ప్రత్యక్షంగా చూసిన కొంత మంది గిరిజన యువకులు కేవలం ఆర్థిక అభివృద్ధి ఆశించి పాస్టర్లుగా మారి, నమ్మకాలకు చిరునామాదారులైన తమ కుటుంబాల వారిని చర్చిలకు చేరవేస్తున్నారు. దరిమిల ప్రతి గిరిజన గ్రామంలో చర్చిలు వెలుస్తున్నా యి. ఈ క్రమంలో క్రైస్తవంలోకి నెట్టబడ్డ గిరిజనుల పరిస్థితి చిత్రంగా తయారైంది. వారిదైన గిరిజన సంస్కృతికి సంబంధించిన కొత్తల పండుగ, విత్తనాల పండుగ, వివిధ తెగల, గోత్రాలకు నిర్దేశించిన ఇలవేల్పు పండుగలతో పాటు గ్రామ పండుగలైన ఎల్లమ్మ, పోచమ్మ, పెద్దమ్మ తదితర పండుగలకు, జాతర్లకు దూరంగా వుండాల్సిన దుస్థితి ఏర్పడింది. చివరికి చనిపోయిన సందర్భంలో గిరిజన సంప్రదాయ పద్ధతిలో చేయాల్సిన అంత్యక్రియలు, కర్మకాండలు కూడా పూర్తిగా క్రైస్తవ పద్ధతిలో చేయాల్సిన దుర్మార్గపు పరిస్థితులు ప్రస్తుతం గిరిజన గ్రామాల్లో ఉన్నాయి. వారికి గల 'నమ్మకం' అనే గుణమే వారిని ఈ బలవంతపు భక్తి భావాలవైపు అడుగులు వేయిస్తున్నది. ఇలాంటి సందీప్త సమయంలో అక్షరాస్యులు, ఉద్యోగులైన గిరిజన యువత ఏర్పాటు చేసుకున్న తుడుందెబ్బ, సంక్షేమ పరిషత్, ఆదివాసీ సేన తదితర గిరిజన సంఘాలు ఈ ఆధునిక భక్తి భావాల పట్ల వ్యతిరేకతను ప్రకటిస్తున్నాయి. ఇంకా వీటిని కట్టడి చేయడానికి ప్రత్యక్ష కార్యాచరణకు కూడా దిగాల్సిన అవసరం ఉంది. మనదైన గిరిజన సంస్కృతికి సంబంధించిన దేవర్లను, ఇలవేల్పులను, ఆదివాసీ వీరులను మాత్రమే పూజించుకోవాలనే చైతన్యం దిశగా ఈ గిరిజన సంఘాల ప్రయత్నాలు ముమ్మరం అవుతున్నాయి. అక్షరాస్యత ద్వారా గిరిజనుల్లో వచ్చిన సామాజిక, ఆర్థిక మార్పుల వల్ల జీవన విధానంలో చక్కటి మార్పు వచ్చింది. అది ఆనందదాయకమే. నేటి గిరిజన యువతలోని అక్షరాస్యత కేవలం ఉద్యోగాల కోసం, ఆర్థిక వృద్ధి కోసం మాత్రమే కాక తమదైన సాంప్రదాయాలను, సంస్కృతులను, తమ అస్తిత్వాన్ని సంరక్షించుకోవడానికి, తమ జన జాతి ప్రజలను చైతన్య పరచడానికి ఉపకరించాలి. ప్రభుత్వాల పరంగా ఎన్నో అవకాశాలు ముంగిట్లో గల ఆదివాసులు భవిష్యత్తులో తమదైన ఆలోచన శక్తి, చైతన్యంతో ఉత్తమ జీవన విధానంతో కొనసాగి, సంస్కృతి సంరక్షకులై, సదా ఆరోగ్యాలతో సకల అభివృద్ధి సాధించాలి.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
editor. prajapalana@gmail.com
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన దినపత్రికలో ప్రచురించబడును**

# పశ్చిమ హిమాలయాల్లో ప్రాజెక్టులను సమీక్షించాలి



సహాయక కార్యకలాపాల సమయంలో, వివిధ సంస్థలకు చెందిన సాంకేతిక నిపుణులు, ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది సొరంగ ప్రదేశంలోని నేల స్వభావం కారణంగా అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొన్నారు. భారీ ఆగర్ డ్రిల్లింగ్ యంత్రం పనిచేస్తుండగా, ఆ చుట్టుపక్కల పర్వత ప్రాంతాల్లో నేల గట్టిగా లేకపోవడం వల్ల శిధిలాలు పడుతుండడాన్ని వారు గమనించారు. పైగా సొరంగం పైభాగం నుండి నిలువుగా కొండను తవ్వడంతో సహా భారీ యంత్రాలతో కార్యకలాపాలు నిర్వహించడం చాలా రిస్క్‌తో కూడినదే. ఎందుకంటే ఆ ప్రకంపనల ధాటికి మళ్లీ సొరంగం కూలిపోవడమో లేదా కొండచరియలు విరిగిపడడమో జరుగుతుందనే భయాందోళనలు కూడా సర్వత్రా వ్యక్తమయ్యాయి. ఈ కారణాలవల్లే ఈ ప్రాజెక్టును చేపట్టినప్పటి నుండి వివిధ రంగాల నిపుణులు, భూగర్భ శాస్త్రవేత్తలు, స్థానిక ప్రజలు, ప్రజా సంఘాల వారు అందరూ కూడా హెచ్చరిస్తూనే వచ్చారు. రోడ్ల వెడల్పు చేయడం, వాలును తగ్గించడం, పేలుళ్ళు, సొరంగాలు తవ్వడం, శిధిలాలను కిందనున్న నదుల్లోకి తోసివేయడం వంటి చర్యల వల్ల%ొ% సున్నితంగా, పెళుసుగా వుండే హిమాలయ పర్వత ప్రాంతంలో తలెత్తే ప్రమాదాల గురించి అప్రమత్తం చేస్తూనే వున్నారు. ఉత్తరాఖండ్ లోని ఉత్తరకాశీ జిల్లాలో సిల్క్‌యారా సొరంగం కూలిపోవడంతో లోపల చిక్కుకుపోయిన 41 మంది కార్మికుల 17 రోజుల వ్యథాభరిత నిరీక్షణకు తెరపడింది. మొత్తంగా కార్మికులందరినీ క్షేమంగా బయటకు తీసుకువచ్చారు. వీరిలో ఎక్కువమంది వలస కార్మికులే. వీరిని కాపాడేందుకు పలు సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు రంగ కంపెనీలు, విదేశీ నిపుణులు, సైన్యానికి చెందిన ఇంజనీర్లు, ఇతర రంగాల కార్మికులు, దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వైమానిక బలగాలు తీసుకువచ్చిన భారీ, సంక్లిష్టమైన యంత్రాలు, సొరంగాన్ని మూసివేసిన 60 మీటర్ల శిధిలాల గుట్టలు, వాటిని తవ్వేందుకు వివిధ రకాల్లో అనుసరించిన పద్ధతులు, అప్పటికప్పుడు తీసుకున్న అత్యవసర నిర్ణయాలు, ఇవన్నీ ఫలించి ఎట్టకేలకు వారిని రక్షించి బయటకు తీసుకువచ్చే బృహత్తర కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఒక్కొక్క కార్మికుడి కోసం ఒక్కో అంబులెన్సును మోహరించారు. ఇవన్నీ సొరంగం పక్కనే కార్మికుల కోసం ఎదురుచూస్తూ వరుసగా వేచి వున్నాయి. సొరంగం నుండి బయటకు తీసుకురాగానే అక్కడే ఏర్పాటు చేసిన ఫీల్డ్ ఆస్పత్రిలో ప్రాథమిక పరీక్షలు పూర్తయిన అనంతరం వారిని సమీపంలోన చినయాలిసర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వారికి అవసరమైన ప్రత్యేక సదుపాయాలన్నింటినీ ఏర్పాటు చేశారు. ఒకవేళ ఏదైనా తీవ్ర గాయాన్ని లేదా అస్వస్థతను కార్మికులు ఎదుర్కొంటున్నట్లైతే వారి కోసం తీసుకున్న అపారమైన ముందస్తు జాగ్రత్తల్లో ఇవన్నీ పాక్షికమే. అయితే, గత కొద్ది రోజులుగా వారితో జరిపిన ఫోన్ సంభాషణలు, ఇతర రకాల కమ్యూనికేషన్ల ద్వారా వారందరూ బాగున్నారని, ఎలాంటి గాయాలు లేవని తేలింది. కానీ, అదే సమయంలో ఇదంతా కూడా ఒక రకంగా నాటకీయంగా తీసుకున్న చర్యలుగా కూడా కనిపిస్తున్నాయి. ప్రభుత్వాలు కార్మికుల ఆరోగ్యం, వారి భద్రత కోసం అపారమైన ప్రయత్నాలు చేపట్టాయని ప్రజలకు చూపించుకోవడం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం కూడా చేశారు. అనేకమంది కేంద్ర, రాష్ట్ర మంత్రులు సైతం సంఘటనా స్థలానికి విచ్చేశారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి కూడా వివిధ సమయాల్లో సొరంగం వద్దకు వచ్చి పనులను పర్యవేక్షించారు. అంతా సవ్యంగానే జరిగి, సంతోషకరమైన ఫలితమే వచ్చినందున అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే ప్రస్తుత సంతోషకరమైన వాతావరణాన్ని చూసి అంతా బాగానే వుంటుందని అన్ని స్థాయిల్లోని అధికారులు భావించకూడదు. సున్నితమైన హిమాలయ ప్రాంతంలో మౌలిక వసతులను అభివృద్ధి పరచడమన్నది ఓ వ్యాపారం మాదిరిగానో లేదా ఏదో సాధారణ పద్ధతిలోనో చేపట్టడానికి వీల్లేదని తెలుసుకోవాలి. ఈ సొరంగం కుప్పకూలడమన్నది పెను విషాదానికి దారి తీసే పరిస్థితే. అయితే సొరంగం మొదట్లోనే ఇది సంభవించింది కాబట్టి సరిపోయింది. 900 కిలోమీటర్ల పొడవైన చార్‌ధామ్ హైవే ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆమోదించి, అమలు చేస్తున్న సమయంలో ఇదే తీరులో వివిధ సంస్థలు సమన్వయంతో కృషి చేస్తూ, వృత్తిపరమైన సామర్థ్యాలను, వివిధ రంగాల నిపుణుల అభిప్రాయాలను గౌరవించాలని అందరూ భావిస్తారు. ఈ ప్రాజెక్టులో భాగంగానే సిల్క్‌యారా సొరంగాన్ని నిర్మిస్తున్నారు. సహాయక కార్యకలాపాల సమయంలో, వివిధ సంస్థలకు చెందిన సాంకేతిక నిపుణులు, ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది సొరంగ ప్రదేశంలోని నేల స్వభావం కారణంగా అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొన్నారు. భారీ ఆగర్ డ్రిల్లింగ్ యంత్రం పనిచేస్తుండగా, ఆ చుట్టుపక్కల పర్వత ప్రాంతాల్లో నేల గట్టిగా లేకపోవడం వల్ల శిధిలాలు పడుతుండడాన్ని వారు గమనించారు. పైగా సొరంగం పైభాగం నుండి నిలువుగా కొండను తవ్వడంతో సహా భారీ యంత్రాలతో కార్యకలాపాలు నిర్వహించడం చాలా రిస్క్‌తో కూడినదే. ఎందుకంటే ఆ ప్రకంపనల ధాటికి మళ్లీ సొరంగం కూలిపోవడమో లేదా కొండచరియలు విరిగిపడడమో జరుగుతుందనే భయాందోళనలు కూడా సర్వత్రా వ్యక్తమయ్యాయి. ఈ కారణాలవల్లే ఈ ప్రాజెక్టును చేపట్టినప్పటి నుండి వివిధ రంగాల నిపుణులు, భూగర్భ శాస్త్రవేత్తలు, స్థానిక ప్రజలు, ప్రజా సంఘాల వారు అందరూ కూడా హెచ్చరిస్తూనే వచ్చారు. రోడ్ల వెడల్పు చేయడం, వాలును తగ్గించడం, పేలుళ్ళు, సొరంగాలు తవ్వడం, శిధిలాలను కిందనున్న నదుల్లోకి తోసివేయడం వంటి చర్యల వల్ల%ొ%సున్నితంగా, పెళుసుగా వుండే హిమాలయ పర్వత ప్రాంతంలో తలెత్తే ప్రమాదాల గురించి అప్రమత్తం చేస్తూనే వున్నారు. ఈ కారణాల వల్లనే పశ్చిమ హిమాలయాల్లో తరచుగా, తీవ్ర స్థాయిల్లో విపత్తులు సంభవిస్తున్నాయి. పదే పదే విరిగిపడే కొండ చరియల వల్ల హైవేకి తీవ్రంగా నష్టం వాటిల్లడమో లేక పూర్తిగా మూసుకుపోవడమో జరుగుతోంది. భయంకరమైన వరదలు సంభవిస్తున్నాయి. తపోవన్-విష్ణుగఢ్ జల విద్యుత్ ప్రాజెక్టు పూర్తిగా ధ్వంసమైంది. చార్‌ధామ్ సర్క్యూట్‌లో యాత్రా స్థలాలకు కీలకమైన గేట్‌వే అయిన జోషిమఠ్ పట్టణం కుంగిపోతోంది. ఇవన్నీ కూడా పేలవమైన ప్రణాళికల వల్ల, పైగా హిమాలయ ప్రాంతంలో భౌగోళిక, భౌగోళిక-సాంకేతికమైన సున్నిత పరిస్థితుల పట్ల ఆందోళన కొరవడడం వల్లనే సంభవిస్తున్నాయి. పర్యావరణ నిబంధనలను ఏ మాత్రం పట్టించుకోకపోవడం, ప్రాథమికంగా కొండలు, రోడ్లు, పట్టణాలు, యాత్రా స్థలాలు ఎంత మాత్రం భారం మోయగలవనే అంశాలను పట్టించుకోకపోవడం వల్లే ఇవి జరుగుతున్నాయి. పర్యావరణ ప్రభావ మదింపును నిర్వహించే బాధ్యత నుండి తప్పుకోవడానికే కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా 900 కిలోమీటర్ల హైవే ప్రాజెక్టును 53 చిన్న చిన్న విభాగాలుగా విభజించిందనే విషయాన్ని ఎవరూ మర్చిపోలేరు. పైగా కూర్పులో అవకతవకలు జరగడంతో ప్రాజెక్టును పరిశీలించేందుకు సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల కమిటీ అభిప్రాయాన్ని కూడా ఎవరూ మర్చిపోలేరు. చివరగా, హైవేని విస్తరించేందుకు సుప్రీంకోర్టు కూడా ఆమోదం ఇచ్చేలా ఒత్తిడి తెచ్చేందుకు జాతీయ భద్రత అనే ట్రంప్ కార్డును కూడా కేంద్రం ఉపయోగించింది. తాజా ఘటన తర్వాత, పశ్చిమ హిమాలయాల్లో చేపట్టిన అన్ని మౌలిక వసతుల ప్రాజెక్టులపైన సమగ్రంగా, స్వతంత్రంగా సమీక్ష జరపాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. అన్ని యాత్రా స్థలాలు, హిల్ స్టేషన్లు, ఆ ప్రాంతంలోని ఇతర పట్టణాల కేరీయింగ్ కెపాసిటీ (భరించే సామర్థ్యం)ని కూడా సమీక్షించాల్సిన అవసరముంది. అన్ని నిర్మాణ పనులకు తగిన సాంకేతిక కోడ్‌లను అభివృద్ధి పరచాలి. ఈ నియమ నిబంధనలన్నీ సక్రమంగా అమలవుతున్నాయా లేదా అని పర్యవేక్షించేందుకు, వాటి అమలు జరిగేలా చూసేందుకు సమర్థవంతమైన యంత్రాంగాలను ఏర్పాటు చేయాల్సి వుంది. ఇటువంటి చర్యలు తీసుకోకపోతే, నిర్దేశించబడిన ఈ ప్రాంత అభివృద్ధి పెను విపత్తుకు కారణంగా మారిపోయే ప్రమాదముంది.

# ఉపాధిపై నిర్లక్ష్యం..

గ్రామీణ భారతావనికి జీవగర్రగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనునిత్యం కుయుక్తులు పన్నుతూనేవుంది. దేశమంతటా పల్లెసీమల్లో ఈ చట్టం కింద అమలౌవుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల తీరుతెన్నులపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) 2013 సంవత్సరం తర్వాత ఆడిటింగ్ నిర్వహించింది లేదని మీడియాలో కథనాలు రావడం ఆందోళన కలిగిస్తోంది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉపాధి చట్టానికి ఉరితాళ్లు పేనుతూ వస్తున్న మోడీ సర్కార్ బడ్జెట్‌లో కోతలు విధించడం, యాంత్రీకరణ పెంచడం, కాంట్రాక్టీకరణకు పచ్చజెండా ఊపడం వంటి అనేక కుట్రలకు తెరలేపింది. దీంతో బిజెపి ఏలుబడిలో ఉపాధి పనుల్లోనూ అవినీతి ఆక్టోపస్‌లో విస్తరిస్తోంది. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అంటే డబుల్ ఇంజిన్ సర్కార్లున్నచోట ఈ అవినీతి జాడ్యం మరింతగా వేళ్లూనుకుంటోంది. గ్రామీణ ఉపాధిపై కాగ్ గనుక పనితీరు మదింపు (ఫెర్మార్మెన్స్ ఆడిటింగ్) నిర్వహిస్తే కేంద్ర ప్రభుత్వ నిరంకుశ చర్యలన్నీ వెలుగులోకి వస్తాయి. అందుకే ఫెర్మార్మెన్స్ ఆడిటింగ్ చేయనీయకుండా అటకెక్కించేశారన్న విమర్శలను కొట్టిపారేయడానికి వీల్లేదు. గ్రామీణ ఉపాధి హామీ పథకంపై చివరిగా 2013లో ఫెర్మార్మెన్స్ ఆడిటింగ్ జరిగింది. బిజెపి అధికారంలోకి వచ్చాక ఈ పదేళ్లలో ఒక్కసారి కూడా ఫెర్మార్మెన్స్ ఆడిటింగ్ జరగ లేదు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై ఆయా రాష్ట్రాల్లో సామాజిక మదింపు (సోషల్ ఆడిటింగ్) నిర్వహిస్తారు. ఈ విషయంలో వందకు వంద శాతం ఆడిటింగ్ నిర్వహించి కేరళ అగ్రస్థానంలో నిలిచింది. కేవలం 6 రాష్ట్రాలు మాత్రమే 50 శాతం, అంతకు మించి ఆడిటింగ్ నిర్వహించాయి. కేంద్ర ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయనందునే గ్రామీణ ఉపాధిపై సామాజిక మదింపు సాధ్యపడలేదన్నది రాష్ట్రాల వాదన. కాగ్ జాతీయ స్థాయిలో నిర్వహించే ఫెర్మార్మెన్స్ ఆడిటింగ్ దీనికి భిన్నమైనది. సాధారణ ఆడిటింగ్ అనేది కేవలం ఈ పథకంలోని లావాదేవీలకు మాత్రమే పరిమితమైనట్టిది. ఫెర్మార్మెన్స్ ఆడిట్ అనేది సమగ్ర మదింపు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు, పథకం అమలులో కేంద్ర విధానపర చర్యలు, వాటి పనితీరు కొలబద్ధగా సమగ్ర మదింపు ఉంటుంది. కేంద్రం సంబంధిత పథకం నిర్వహణలో ఏపాటి పనితీరును కనబర్చిందో ఫెర్మార్మెన్స్ ఆడిట్‌లో తేలితుంది. ఉపాధి పథకానికి గోతులు తవ్వుతున్న మోడీ సర్కార్‌కు సమగ్ర ఆడిటింగ్‌పై శ్రద్ధ ఎందుకుంటుంది? 2016లో మాత్రం రాష్ట్రాలు నిర్వహించిన సామాజిక మదింపు యూనిట్లను సమీక్షించే నిమిత్తం సాధారణ ఆడిట్‌కు కాగ్ ఉపాధి పథకాన్ని ఎంచుకుంది. ఆ మదింపు వివరాలు ఇప్పటికీ బయటకు రాలేదు. మోడీ సర్కార్ ఉపాధి హామీ పథకం పట్ల ఎంతటి కుట్ర సాగిస్తోందో దీనినిబట్టే అర్థమవుతుంది. ఈ ఏడాది వర్షాకాల పార్లమెంటు సమావేశాల సందర్భంగా కాగ్ 12 నివేదికలు సమర్పించింది. వివిధ పథకాల్లో మోడీ సర్కార్ అవినీతి బండారాన్ని, అక్రమాల గుట్టును ఆ నివేదికలు రట్టు చేశాయి. మోడీ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే ప్రాజెక్టు, ఆయుష్మాన్ భారత్ పథకాల్లోనూ రూ.కోట్ల మేర అవినీతి బాగోతాన్ని బట్టబయల్జేయడంతో కేంద్రాన్ని కాగ్ ఇబ్బందుల్లో నెట్టేసింది. దీంతో ఆగ్రహించిన మోడీ సర్కార్ సదరు ఆడిట్‌లో పాలుపంచుకున్న అధికారులపై బదిలీ వేటు వేసి కక్ష తీర్చుకుంది. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకమైన ఉపాధి హామీ పథకానికి చట్టం ప్రకారం పూర్తిస్థాయిలో నిధులు సమకూర్చాల్సిన బాధ్యత కేంద్రానిదే. క్షేత్రస్థాయిలో పనులను రాష్ట్రాలు పర్యవేక్షిస్తాయి. కానీ నిధుల విడుదలలో కేంద్రం అంతులేని



నిర్లక్ష్యం చూపుతోంది. ఉపాధి కార్మికులకు ఇవ్వాల్సిన వేతనాలకు సంబంధించిన నిధులను కూడా ఇవ్వడం లేదు. 18 రాష్ట్రాలకు వేతన బకాయిలు చెల్లించాల్సివుందని గత ఆగస్టులో కేంద్ర ప్రభుత్వమే నిస్సిగ్గుగా పార్లమెంటుకు నివేదించింది. పశ్చిమ బెంగాల్‌కు రూ.2770 కోట్లు, రాజస్థాన్‌కు రూ.979 కోట్లుకు, బీహార్‌కు రూ.669 కోట్లు చొప్పున కేంద్రం నుంచి బకాయిలు రావాల్సివుంది. కానీ మోడీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తోంది. కోవిడ్ మహమ్మారి తర్వాత ఉపాధి హామీ పథకంపై ఆధారపడుతున్నవారి సంఖ్య అనేక రాష్ట్రాల్లో గణనీయంగా పెరిగింది. ఉపాధి హామీకి సమాధి కట్టాలని చూస్తున్న బిజెపిని ఇంటికి పంపితేనే గ్రామీణ భారతావనికి ఉపాధి భరోసా !

# సీఆర్పీఫ్ బలగాల పహారాలో సాగర్

నల్గొండ, డిసెంబర్ 2, :నాగార్జునసాగర్ నీటి విడుదల కోసం ఏపీ, తెలంగాణ మధ్య నెలకొన్న వివాదంపై కేంద్ర హోం శాఖ స్పందించింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డీజీపీలతో కేంద్ర హోంశాఖ ముఖ్య కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లా వర్చువల్‌గా మాట్లాడారు. సాగర్ జలాల విడుదల విషయంలో నవంబరు 28కి ముందు ఉన్న పరిస్థితి కొనసాగిస్తూ, డ్యామ్ నిర్వహణను ఐఖీఓఃకి అప్పగించడంతో పాటు అఖీఖఈ దళాల పర్యవేక్షణకు అప్పగించాలని కేంద్ర హోంశాఖ కార్యదర్శి ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనకు ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు అంగీకరించడంతో జల వివాదం సద్దుమణిగింది.అంతకు ముందు సాగర్ డ్యాం దగ్గర ఏపీ పోలీసుల హడావిడి, నీటి విడుదలపై ఐఖీఓఃకి తెలంగాణ ఫిర్యాదు చేసింది. దీనిపై వెంటనే స్పందించిన ఐఖీఓః సాగర్ కుడికాలువ నుంచి నీరు తీసుకోవడం ఆపాలని ఏపీ ప్రభుత్వాన్ని కృష్ణ రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఆదేశించింది. అయినా పరిస్థితిలో మార్పు లేకపోవడంతో కేంద్ర హోంశాఖ రంగంలోకి దిగి వివాదానికి ఫుల్‌స్టాఫ్ పెట్టింది. రాష్ట్రం మొత్తం ఎన్నికల నిర్వహణలో ఉండగా ఏపీ సర్కార్ చేసిన చర్య శాంతి భద్రతల సమస్యను సృష్టించిందని తెలంగాణ సీఎస్ శాంతికుమారి కేంద్ర హోంశాఖ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.మరోవైపు గురువారం ఉదయం నుంచి సాగర్ డ్యాం దగ్గర ఉద్రిక్తత కొనసాగింది. 13 గేట్లు ఏపీ సర్కార్ స్వాధీనం చేసుకోవడంతో తెలంగాణ పోలీసులు విజయపురి పీఎస్‌లో నమోదైన కేసు ఆధారంగా ఏపీ పోలీసులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ వ్యవహారంపై ఏపీ ఇరిగేషన్‌శాఖ మంత్రి అంబటి రాంబాబు ఫైరయ్యారు.విభజనతో నాగార్జున సాగర్ డ్యామ్ వివాదం రాజుకుంది.ఈ ప్రాజెక్టు నిర్వహణను ఐఖీఓః తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించింది. కానీ ఏపీ అధికారులు మాత్రం తెలంగాణ ప్రభుత్వ యంత్రాంగం తమ పట్ల దురుసుగా ప్రవర్తిస్తోందని..తమ నీటి వాటా ఇవ్వడం లేదని ఆరోపిస్తోంది. అందుకే పోలీసుల సాయంతో సాగర్‌లో నీటిని విడుదల చేసేందుకు ప్రయత్నించామని చెబుతోంది. మొత్తంమీదా ఈ వివాదానికి ఫుల్‌స్టాఫ్ పడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

# మూడు ఫార్మేట్లకు ముగ్గురు కెప్టెన్లు

ముంబై, డిసెంబర్ 2, : ఆస్ట్రేలియా టీ20 సిరీస్ తరువాత టీమిండియా దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్తోంది. దక్షిణాఫ్రికాతో వారి గడ్డమీద టెస్టులు, వన్డేలు, టీ20 మూడు ఫార్మాట్లలో సిరీస్ లు ఆడనుంది. ఈ మేరకు దక్షిణాఫ్రికాతో మూడు సిరీస్ లకు టీమిండియా ఆటగాళ్లను సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది. ఇందుకోసం సెలక్షన్ కమిటీ గురువారం న్యూఢిల్లీలో సమావేశమైంది. మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లను ప్రకటించి అభిమానులను కన్ ఫ్యూజ్ చేశారు. టెస్టులకు రోహిత్ శర్మ, వన్డేలకు కేఎల్ రాహుల్ సారథ్యం వహించనుడగా, టీ20లకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ చేస్తాడు. భారత జట్టు దక్షిణాఫ్రికాతో మూడు టీ20లు, 3 వన్డేలు, రెండు 2 టెస్టులు ఆడనుంది. వీటితో పాటు ఇండియా ం, దక్షిణాఫ్రికా ంతో రెండు నాలుగు రోజుల మ్యాచ్‌లు, ఒక ఇంటర్-స్క్వాడ్ 3 రోజుల మ్యాచ్‌లు ఆడుతుందని బీసీసీఐ తెలిపింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు వన్డేలు, టీ20ల నుంచి విశ్రాంతి కావాలని బీసీసీఐని కోరారు. మహ్మద్ షమీ మెడికల్ ట్రీట్మెంట్ తీసుకోవాల్సి ఉంది.టెస్టుల కోసం ఎంపిక చేసిన భారత ఆటగాళ్లు వీరే: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపన్), అశ్విన్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్, మహమ్మద్. షమీ, జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), ప్రసిద్ కృష్ణ.3 టీ20ల కోసం ఎంపిక చేసిన భారత ఆటగాళ్లు వీరే: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభమన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, రింకు సింగ్, శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, మహమ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్, దీపక్ చాహర్. 3 వన్డేలకు భారత ఆటగాళ్లు: కేఎల్ రాహుల్ (కెప్టెన్)(వికెట్ కీపర్), రుతురాజ్ గైక్వాడ్, సాయి సుదర్శన్, తిలక్ వర్మ, రజత్ పాటిదార్, రింకూ సింగ్, శ్రేయస్ అయ్యర్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, యుజ్వేంద్ర చాహల్, కుల్దీప్ యాదవ్, ముఖేష్ కుమార్, అవేష్ ఖాన్, అర్షదీప్ సింగ్, దీపక్ చాహర్.

బదర్బన్ వేదికగా డిసెంబర్ 10న తొలి టీ20,పోర్ట్ ఎలిజబెత్ వేదికగా డిసెంబర్ 12న రెండో టీ20,జోహన్నెస్ బర్గ్ వేదికగా డిసెంబర్ 14న మూడో టీ20,వన్డేల షెడ్యూల్,జోహన్నెస్ బర్గ్ వేదికగా డిసెంబర్ 17న తొలి వన్డే,పోర్ట్ ఎలిజబెత్ వేదికగా డిసెంబర్ 19న రెండో వన్డే,పార్ల్ వేదికగా డిసెంబర్ 21న మూడో వన్డే,టెస్టుల షెడ్యూల్,సెంచూరియన్ వేదికగా డిసెంబర్ 26 నుంచి 30 వరకు తొలి టెస్ట్, కేప్ టౌన్ వేదికగా జనవరి 3 నుంచి 7 వరకు రెండో టెస్ట్.


## శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక మండల పూజలు



మధిర డిసెంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శ్రీ ధర్మశాస్త్ర స్వామి అయ్యప్ప దేవాలయం లడక బజార్ లో అయ్యప్ప దేవాలయంలో 16 మండల పూజలు సందర్భంగాఈరోజు ఉదయాస్తమాన పూజలో సుబ్రహ్మణ్యస్వామి హెూమం నిర్వహించినవారు శ్రీ బిక్కి కృష్ణ ప్రసాద్ దంపతులు ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ 16 మండల పూజల్లో భాగంగా స్వామి అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించటం స్వామి కృపకు పాత్రులు అయ్యామని తెలిపారు మండల పూజల్లో భాగంగా ప్రతిరోజు దాతలు సహకారంతో మాలాదారులకు మహానదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల పూజల్లో సుబ్రహ్మణ్య స్వామి హెూమం పూజ లో సంతానం లేని వారికి సంతానం కొరకు పెళ్లి కాని వారికి కళ్యాణం యోగం కొరకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ తెలిపింది అదేవిధంగా మండల పూజలో భాగంగా దాతలు సహకారంతో ఆరో తారీకు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తూ ప్రతిరోజు స్వామి వారికి కేరళ ఆనవాయితీగా కేరళ అర్చకులచే ఉత్సవాలు ప్రజల సహకారంతో భక్తులు సహకారంతో ఉత్సవాలు నిర్వహిస్తూ ఈ కార్యక్రమం భక్తులు ప్రజలచే సేవకులు వచ్చే అయ్యప్పలు భవానీలు వారిచే భక్తులచే నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వంకాయలపాటి నాగేశ్వరావు బాబు బత్తుల శీను మై నీడ్ జగన్మోహన్రావు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు దంపతులు శ్రీనివాస్ నాగభూషణం వెంకటేశ్వరరావు దంపతులు కాశీ రావు పుల్లారావు రమేష్ సాయి అర్చకులు భక్తులు పాల్గొన్నారు

## ఎలాంటి పొరపాట్లు లేకుండా కౌంటింగ్ నిర్వహించాలి

### ఎన్నికల సాధారణ పరిశీలకులు



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 2 (ప్రజాపాలన,ప్రతినిధి) : అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికలలో భాగంగా ఈ నెల నేడు 3న జరగనున్న జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ ప్రక్రియలో పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని 005-ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు రాహుల్ మహివాల్, 001-సిర్పూర్ నియోజకవర్గ పరిశీలకులు వరప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సిర్పూర్, ఆసిఫాబాద్, నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు దీపక్ తివారి, దాసరి వేణు,లతో కలిసి కౌంటింగ్ నిర్వహణ కొరకు నియమించిన సూపర్వైజర్లు,తో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌంటింగ్ నిర్వహణలో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ సహాయకుల పాత్ర చాలా కీలకమైనదని, కంట్రోల్ యూనిట్లు, వి వి ప్యాట్లు తరలించే సమయంలో నిబంధనల ప్రకారం ఆయా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు సంబంధించినవి మాత్రమే తరలించాలని, కౌంటింగ్ కొరకు నియమించబడిన సిబ్బంది ఈ నెల 3వ ఉదయం 6 గం లోగా కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, 8 గం లకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు, 8.30 గం కు ఈవీఎం లెక్కింపు ప్రారంభం అవుతుందని తెలిపారు. అభ్యర్థుల సంబంధిత ఏజెంట్ల సమక్షంలో పూర్తి పారదర్శకంగా కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లు లేకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ కౌంటింగ్ నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ ఆర్డిఓ సురేష్, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ సహాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చీలిక ప్రమాదం..



హైదరాబాద్, డిసెంబర్ 2, :తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పర్వం ముగిసింది. గత 90 రోజులుగా సాగిన ఎన్నికల సందడికి గురు వారంతో ముగింపు పలికినట్లు అయింది. ఓటర్లు తమ అమూల్యమైన ఓటును ఈవీఎంల్లో భద్రంగా పొందుపరిచారు. ఎన్నికల తతంగం ముగియక ముందే ఎగ్జిట్ పోల్స్ హంగామా చేశాయి. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీదే అధికారం అని మెజార్టీ సర్వే సంస్థల ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. కొన్ని సర్వేలు రాష్ట్రంలో హంగ్ వస్తుందని తెలిపాయి. ఒకటి, రెండు సర్వేలు మాత్రమే అధికార బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా సర్వేలు చెప్పడం జరిగింది. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు పూర్తిగా నిరాశలో కురుకుపోయాయి. ఎగ్జిట్ పోల్స్‌పై మాట్లాడిన కేటీఆర్.. కార్యకర్తలు అధైర్యవడవద్దని.. మనవే గెలుస్తున్నామని.. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కాబోతున్నారంటూ పార్టీ శ్రేణులకు భరోసా ఇచ్చారు. ఇదిలా ఉంటే కేసీఆర్ మరోసారి సీఎం కావాలంటే కొన్ని లెక్కలు తెర మీదకు వస్తున్నాయి.అధికార బీఆర్ఎస్ ఈసారి ఎలాగైనా హ్యాట్రిక్ కొట్టాలని సర్వశక్తులు ఒడ్డింది. ప్రభుత్వ వ్యతిరేకత చీలిపోయేలా వ్యూహాలు అమలు చేసింది. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య పోటీ నేపథ్యంలో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలిపోయి తామే లబ్ధి పొందుతామని లెక్కలు వేసుకున్నారు. కానీ సర్వే ఫలితాలు మాత్రం ఇందుకు భిన్నంగా ఉండడంతో గులాబీ శిబిరంలో గుబులు మొదలైంది. కానీ, తెర వెనుక పెద్ద ప్లాన్ నడుస్తోందని సమాచారం. బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో 45 స్థానాలు గెలిచినా మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కేసీఆర్ హ్యాట్రిక్ సిఎంగా చరిత్ర సృష్టిస్తాడని అంటున్నారు. అదెలా అంటే.. బీఆర్ఎస్ 45, మిత్రపక్షం ఎంఐఎం 7 సీట్లు గెలిస్తే.. బలం 52కు చేరుతుంది. అయినా మ్యాజిక్ ఫిగర్‌కు చేరదు..ఇక కాంగ్రెస్‌లో చీలిక ఖాయమంటున్నారు. ప్రస్తుతం పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థుల్లో 25 మంది బీఆర్ఎస్ ఫైనాన్స్ చేసిన వారు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒక్కో అభ్యర్థికి గులాబీ పార్టీ నుంచి రూ.10 కోట్లు అందినట్లు సమాచారం. ఈ క్రమంలో మ్యాజిక్ ఫిగర్‌కు దూరంగా ఉంటే.. వీరంతా వెంటనే గులాబీ శిబిరంలో చేరతారని తెలుస్తోంది. ఇందుకు ఒక్కొక్కరికి రూ.100 కోట్లు ఇవ్వడానికి కూడా కేసీఆర్ వెనుకాడరని ప్రచారం జరుగుతోంది. ఇక పార్టీకి 50 సీట్లు వస్తే.. ఎంఐఎం మద్దతుతో అధికారాన్ని చేపట్టవచ్చని బీఆర్ఎస్ నాయకులు భావిస్తున్నారు. ఎంఐఎం ఎలాగూ 7 స్థానాల్లో గెలుస్తుంది కాబట్టి.. మ్యాజిక్ ఫిగర్‌కు చేరుకోవడం పెద్ద కష్టమేమి కాదని ఆ పార్టీ నాయకులు లెక్కలు వేసుకుంటున్నారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు స్పష్టంగా 65 నుంచి 70 సీట్లు వస్తేనే హస్తం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందంటున్నారు. మా?యచిక్ ఫిగర్‌కు ఒకటి రెండు సీట్లు తక్కువ వచ్చినా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని పేర్కొంటున్నారు. మరి తెరవెనుక రాజకీయం నెగ్గుతుందా.. తెలంగాణ ప్రజలు స్పష్టమైన మెజారిటీతో కాంగ్రెస్‌ను గెలిపిస్తారా అనేది డిసెంబర్ 3న తేలిపోతుంది.

## కౌంటింగ్ కొరకు ఏర్పాట్లు పూర్తి: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బొర్కడే హేమంత్



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 2 (ప్రజాపాలన,ప్రతినిధి) : అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ నియోజకవర్గాలకు నవంబర్ 30న జరిగిన పోలింగ్ అనంతరం ఈనెల 3వ తేదీన జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కౌంటింగ్ కొరకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద కేంద్ర బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 19 చొప్పున కౌంటింగ్ బృందాలు, 14 కౌంటింగ్ టేబుల్లు, 3 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి టేబుల్ కు 1 సూపర్వైజర్, 1 కౌంటింగ్ అసిస్టెంట్, 1 మైక్రో అబ్జర్వర్ చొప్పున టేబుల్ కు 3 సిబ్బంది ఉంటారని, కౌంటింగ్ కేంద్రము వద్ద కేంద్ర బలగాలతో బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని, ముందస్తు జాగ్రత్తగా అగ్నిమాపక వాహనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, కౌంటింగ్ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు.











కావలెను

స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.

నెలకు రూ.15,000/- జీతం, ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.

ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.

7660027683, 91549 58315












# ఎన్నికలలో డబ్బు, మద్యమే...



హైదరాబాద్, డిసెంబర్ 2, ఎన్నికల్లో నిబంధనల పరిమితికి మించి ఖర్చు పెట్టరాదని, ప్రధానంగా డబ్బు, మద్యంతో ఓటర్లను ప్రలోభ పెట్టరాదని స్పష్టంగా రాజకీయ నేతలతో పాటు ప్రజలకు కూడా తెలుసు. కానీ అవి లేకుండా ఎన్నికల్లో విజయం సాధించలేమనే వాస్తవం కూడా నేతలకు తెలియంది కాదు. అందుకే ఎన్ని అక్రమాలకు పాల్పడి అయినా మరెన్ని అడ్డదారులు తొక్కి అయినా విజయాన్ని సాధించాలనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో ఈ పార్టీ, ఆ పార్టీ అనికాదు. ఎవరి శక్తిమేరకు ఎక్కడ అవకాశాలుంటే అక్కడ నిబంధనలను తుంగలో తొక్కి డబ్బును మంచినీరులా ఖర్చుపెడుతున్నారు. మద్యాన్ని ఏరులా పారిస్తున్నారు. ఐదు రాష్ట్రాల్లో అధికారికంగా ఈసీ లెక్కల ప్రకారమే 1900 కోట్లుగా ఉంది. ప్రస్తుతం దేశంలో తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘఢ్, మిజోరం శాసనసభలకు జరుగుతున్న ఎన్నికల్లో ఇప్పటికే పెడుతున్న ఖర్చు ఊహలకు అందడం లేదు. ఇప్పటివరకు తెలంగాణలోనే దాదాపు రూ. 780 కోట్లకు పైగా విలువ కలిగిన మద్యం, చీరలు, బంగారం, డబ్బు పట్టుబడింది. ఇవి పోలీసుల తనిఖీల్లో పట్టుబడినవి మాత్రమే! అయితే, పట్టుబడింది సరఫరా అవుతున్న దాంట్లో పదోవంతు కూడా ఉండకపోవచ్చునని అంటున్నారు. నిజానికి శాసనసభ నియోజకవర్గంలో ఒక్కొక్క అభ్యర్థి పెట్టే ఖర్చుపై నలభై లక్షల పరిమితి ఉంది. అంతకుమించి వెచ్చించడానికి చట్టం అంగీకరించదు. కానీ అభ్యర్థులు పెడుతున్న వ్యయం ప్రజాస్వామ్య వాదుల్లో విస్మయం కలిగిస్తున్నది. దాదాపు ప్రతి నియోజకవర్గంలో కనిష్టంగా పదికోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నట్టు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. అసలు ఇది ప్రజాస్వామ్యమా? పైసలస్వామ్యమా? ఒకపక్క కోట్లాది రూపాయలు పట్టుబడుతున్నప్పటికీ, మరొకపక్క జంకు బొంకు లేకుండా నిరాటంకంగా పంపిణీ కార్యక్రమాలు జరిగిపోతున్నాయి. బుజ్జగింపుల పర్వంలో కూడా కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నట్లు చెబుతున్నారు. ఎన్నికల సంఘం ఎన్ని హెచ్చరికలు చేసినా, మరొకపక్క ఆకస్మిక దాడులు నిర్వహించి మద్యం, డబ్బు స్వాధీనం చేసుకొని కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నా ఇవేమీ ఆగడం లేదు. అసలు పోలీసులన్నా, చట్టాలన్నా భయం లేకుండా పోతుంది. అందుకు చట్టాల్లోని లొసుగులు, కొందరు అవినీతి అధికారుల చేతి వాటమే కారణం కావచ్చు. ఎన్ని కోట్ల రూపాయలు పట్టుబడుతున్నా, కేసులు నమోదవు తున్నా శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. 2014 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 1649 కేసులు నమోదుకాగా అందులో శిక్ష పడింది వందలోపు కేసులకు మాత్రమే. న్యాయ విచారణలో ఎన్నో వందలాది కేసులు నేటికీ పెండింగ్‌లో ఉండగా, మరికొన్ని దర్యాప్తుదశలోనే కొనసాగు తున్నాయి. ఓటర్లను ప్రలోభపెట్టాలనుకున్నా, రెచ్చగొట్టేలా ప్రచారం చేసినా వాటికి చట్టంలో శిక్షలు ఉన్నాయి. కానీ వాటిని ఏమాత్రం పాటించరు! రాజకీయ సభలు నిర్వహించాలంటే కోట్లల్లో ఖర్చు పెట్టాల్సిందే. ఇది అందరికి తెలిసిన బహిరంగ రహస్యం. కానీ వారిపై తీసుకున్న చర్యలను పరిశీలిస్తే, ఎలక్షన్ కమిషన్ సామర్థ్యం ఏమిటో చెప్పకనే చెబుతున్నది. అందుకే ఈ డబ్బు, మద్యం పంపిణీ ఏడాదికేడాది పెరిగిపోతున్నది. ఇది ఒక్క తెలంగాణలోనే కాదు.. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి. 2014 లోక్‌సభ ఎన్నికల్లో అన్నిపార్టీలు కలిసి దాదాపు రూ. 35 వేలకోట్లకు పైగా ఖర్చు చేసినట్లు అధికార అంచనాలే చెబుతున్నాయి. 2019 ఎన్నికలు వచ్చేసరికి అది రూ. 50 వేల కోట్లకుపైగా చేరుకున్నదని అంచనా ఈ లెక్కన వచ్చే ఎన్నికలకు ఖర్చు లక్ష కోట్లకు చేరినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల్లో ఇలా ఖర్చు పెట్టడం, తిరిగి సంపాదించుకోవడంలో కూడా నేతలు పోటీ పడుతున్నారు. అందుకే కొందరు రాజకీయ నాయకుల ఆస్తులు అంచనాలకు మించి వందల రెట్లు పెరుగుతున్నాయి. ఫలితంగా ఎన్నికల ప్రక్రియ ఒక మిథ్యగా మారిపోతున్నదని ప్రజాస్వామ్య వాదుల ఆందోళన. ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి. కానీ అవి వ్యాపారంగా మారి ఖరీదైపోయాయి. ఓట్లకు వెల కట్టే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఈ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి. అందుకే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడులకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో ఎన్నికల కమిషన్ సమర్థవంతంగా పని చేయగలిగితే కొంతవరకైనా ప్రజాస్వామ్యం పరిరక్షింపబడుతుంది. ఇలాగే కొనసాగితే పైసలస్వామ్యంగా మారిపోక తప్పదు.

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం



మధిర డిసెంబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక వర్తక సంఘం లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి శనివారం అ న్న గోవిందం జరుగును. ఈరోజు అన్నదానం దాతలు గార్లపాటి చంద్ర రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు పురుషోత్తమరావు – అరుణ కీర్తిశేషులు కాలం శశిరేఖ జ్ఞాపకార్థం వారి భర్త శ్రీమాన్ కాలం వీరభద్రం స్వర్గీయ దంపతులు తుమ్మెపల్లి సూర్యనారాయణ అనసూయమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు వెంకటేశ్వరరావు– పద్మావతి కామిశెట్టి విజయ్ ధర్మపత్ని హేమ, నాళ్ల భరణి ధర్మపత్ని ఉమామహేశ్వరి వారి ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ శనివారం నాడు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం నిర్వహించడం అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం చేయడం వల్ల ఆ వెంకటేశ్వర స్వామి దీవెనలు అందరకు ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్రావు, వెచ్చ శ్రీనివాసరావు, తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# సీబీఎస్ఈలో మార్కులుండవు..




న్యూఢిల్లీ, డిసెంబర్ 2, :సీబీఎస్ఈ 10, 12వ తరగతుల పరీక్ష ఫలితాలకు సంబంధించి సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కీలక ప్రకటన చేసింది. ఇకపై 10, 12వ తరగతి పరీక్షల ఫలితాల్లో భాగంగా ఎటువంటి డివిజన్, డిస్టింక్షన్ ప్రకటించబోమని తెలిపింది. వీటితోపాటు మార్కుల శాతాన్ని కూడా వెల్లడించమని స్పష్టంచేసింది. సీబీఎస్ఈ బోర్డు పరీక్షల్లో మార్కుల శాతాన్ని గణించే విధానం గురించి తెలియజేయాలంటూ కొందరు విద్యార్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తులపై సీబీఎస్ఈ ఈ విధంగా స్పందించింది. ఒకవేళ విద్యార్థి ఐదు కంటే ఎక్కువ సబ్జెక్టులను ప్రస్తావిస్తే.. వాటిలో 5 ఉత్తమ సబ్జెక్టులను గుర్తించడంపై సదరు ఇన్‌స్టిట్యూట్ లేదా నియామక సంస్థ నిర్ణయం తీసుకోవచ్చని సీబీఎస్ఈ ఎగ్జామినేషన్ కంట్రోలర్ సన్యమ్ భరద్వాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నత విద్య కో?సం ఆ వివరాలు అవసరమని భావిస్తే.. ఆ విద్యార్థి చదివిన విద్యా సంస్థ ఆ మార్కులు, మార్కుల శాతం, డిస్టింక్షన్ తదితర వివరాలను అందిస్తుందని తెలిపింది. వివిధ వర్గాల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు సీబీఎస్ఈ బోర్డు ఈ కీలక నిర్ణయం తీసుకుంది. 10వ తరగతి, 12వ తరగతి బోర్డు పరీక్షలు రాసే విద్యార్థుల మార్కుల శాతాన్ని గణించే పద్ధతిని వివరించాలని సీబీఎస్ఈ కి పెద్ద ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తల నుంచి అభ్యర్థనలు వచ్చాయి. దాంతో, ఈ వివరాలను సీబీఎస్ఈ పరీక్షల కంట్రోలర్ డాక్టర్ సన్యాం భరద్వాజ్ అధికారిక పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించారు. సీబీఎస్ఈ బైలాస్‌లో సబ్‌సెక్షన్ 40.1 చాప్టర్7 ప్రకారం విద్యార్థులకు డివిజన్, డిస్టింక్షన్ లేదా అగ్రిగేట్ ఇవ్వకూడదని నిర్దేశిస్తుంది. దీనిపై విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే 011-2250 9256-59, 22041807-08 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు. ఇదిలా ఉండగా.. వచ్చే ఏడాది(2024) నిర్వహించనున్న సీబీఎస్ఈ 10, 12వ పరీక్షలకు సంబంధించిన డేటా షీట్(పరీక్షల షెడ్యూలు) విడుదలకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే పరీక్షల షెడ్యూలులోపాటు, ప్రాక్టికల్ పరీక్షల షెడ్యూలును కూడా ప్రకటించనున్నారు. విద్యార్థులు పరీక్షల వివరాలను తెలుసుకునేందుకు క్రమం తప్పకుండా వెబ్‌సైట్ చూడాలని అధికారులు సూచించారు. విద్యార్థుల మార్కులకు సంబంధించి డివిజన్లు, డిస్టింక్షన్లను ప్రకటించకూడదని సీబీఎస్ఈ తీసుకున్న నిర్ణయాన్ని విద్యావేత్తలు స్వాగతిస్తున్నారు. ఈ నిర్ణయం నూతన విద్యా విధానంలో భాగంగా సీబీఎస్ఈ తీసుకుంది. ఈ నిర్ణయం విద్యార్థులపై విద్యాపరమైన ఒత్తిడిని తగ్గించడంతో పాటు, వారిని సమగ్ర విద్యా సముపార్జన దిశగా ప్రోత్సహిస్తుంది. పరీక్షలు, మార్కుల ఒత్తిడి విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై చూపే ప్రభావం గణనీయమైనదని, సీబీఎస్ఈ తీసుకున్న తాజా నిర్ణయంతో విద్యార్థులపై ఒత్తిడి చాలావరకు తగ్గుతుందని విద్యావేత్తలు భావిస్తున్నారు. మరోవైపు, ఈ నిర్ణయం విద్యార్థుల్లో పోటీతత్వాన్ని దెబ్బతీస్తుందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విద్యార్థుల్లో పోటీతత్వం దెబ్బతినడం, అధిక మార్కులు సాధించాలన్న స్ఫూర్తి కొరవడడం, మంచి ఫలితాలు సాధించి గుర్తింపు పొందే అవకాశం లేకపోవడంతో ఆసక్తి తగ్గిపోవడం.. వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2020 జాతీయ విద్యావిధానానికి అనుగుణంగా.. సీబీఎస్ఈ పరీక్షల విధానంలో మార్పులు చేయాలని నేషనల్ కరికులమ్ ఫ్రేమ్‌వర్క్ ముసాయిదా కమిటీ ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. రెండు టర్మ్‌ల్లో పరీక్షలను సీబీఎస్ఈ 12వ తరగతిలో నిర్వహించే విధానం మళ్లీ రానుంది. గత సంవత్సరం 10, 12 తరగతుల వార్షిక ఫలితాల మార్కులను పరిగణనలోకి తీసుకుంటారు. 11, 12 తరగతుల కోసం ప్రస్తుతం పాఠ్యాంశాలను సైన్స్, ఆర్ట్స్/హ్యుమానిటీస్, కామర్స్‌లుగా విభజిస్తున్న క్రమంలో.. ఈ విధానాన్ని తొలగించాలని కమిటీ ప్రతిపాదించింది. ఇలా బోర్డు పరీక్షలో తొలి సంస్కరణను 2005లో చేపట్టారు. మళ్లీ 2009లో పదో తరగతికి సీసీఈ (కంటిన్యువస్, కాంప్రెహెన్సివ్ ఎవల్యూషన్) విధానాన్ని ప్రవేశపెట్టారు. 2017లో మళ్లీ.. ఇలాంటి విధానాన్ని తొలగించి మళ్లీ పాత విధానాన్నే అమలు చేశారు. కరోనా సందర్భంగా.. 10, 12 తరగతుల వార్షిక పరీక్షలను ఏడాదికి రెండు విడతలుగా నిర్వహించారు. మళ్లీ గతేడాది నుంచి ఒకే పరీక్ష నిర్వహించేలా పాత పద్ధతిని అమలు చేశారు. గణితం అంటే విద్యార్థులకు భయం ఉంటుంది.


## కౌంటింగ్ కు అంతా సిద్ధం



హైదరాబాద్, డిసెంబర్ 2,: కౌంటి ంగ్ కేంద్రాల దగ్గర మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 49 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్‌లో 14 చోట్ల కౌంటింగ్ జరుగుతుంది. ఉదయం ఎనిమిది గంటలకు కౌంటింగ్ పోస్టల్ ఓట్ల కౌంటింగ్.. ఎనిమిదిన్నర నుంచి ఈవీఎంల లెక్కింపు ఉంటుందని వికాస్ రాజ్ చెప్పారు. తెలంగాణలో మొత్తం 71.06శాతం పోలింగ్ జరిగిం దన్నారు. మునుగోడులో అత్యధికంగా 91.5 శాతం పోలింగ్ నమోదు కాగా.. యాకుత్‌పురాలో అత్యల్పంగా 39.6శాతం పోలింగ్ నమోదైనట్లు వికాస్ తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా రీపోలింగ్‌కు అవకాశం లేదని సీఈఓ తెలిపారు. ఆదివారం జరిగే కౌంటింగ్ కోసం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తెలంగాణ అంతటా పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని.. 3కోట్ల 26లక్షల ఓట్లు కాగా పురుషుల కంటే మహిళల ఓట్లు ఎక్కువ ఉన్నాయని వెల్లడించారు. దేవరకద్రలో 10మంది ఉన్నా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. పలు పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎం ల మార్పిడి జరిగిందని.. ఆయా పార్టీ ఎజెంట్ల మధ్యనే స్ట్రాంగ్ రూమ్ కి తరలింపు జరిగిందని తెలిపారు. పోలింగ్ పై స్క్రూటినీ శుక్రవారం ఉదయం నుంచి జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని.. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 40 కేంద్ర కంపెనీల బలగాలు భద్రతలో ఉన్నాయన్నారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎక్కువ పోలింగ్ శాతం నమోదు అయిం దన్నారు. లెక్కింపు జరిగిన కూడా మళ్ళీ రెండు సార్లు ఈవీఎం లు లెక్కిస్తారన్నారు. ప్రతీ రౌండ్ కు సమయం పడుతుంది.. ఇఅవి నిబంధనల ప్రకారం జరుగు తుందని వివరించారు. 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లతో కౌంటింగ్ ప్రారంభం అవుతుంది. 8.30 నిమిషాల నుంచి ఈవీఎం ల లెక్కింపు ఉంటుందని.. ప్రతి టేబుల్ కు 5 గురు ఉంటారు.. కౌంటింగ్ కోసం పూర్తిగా సిద్ధం అవుతున్నమన్నారు.

## కామారెడ్డిపై భారీ బెట్టింగ్

నిజామాబాద్, డిసెంబర్ 2, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్ లు జోరుగా జరుగుతున్నాయి. తెలంగాణలో ఏపార్టీ అధికారంలోకి వస్తుంది..? ప్రధాన అభ్యర్థులు ఎవరు గెలుస్తారు..? అనే దానిపై బెట్టింగులు జోరుగా నడుస్తున్నాయి. తెలంగాణలో హంగ్ వస్తుందంటూ పలువురు పందాలు కాసారు. మరీ ముఖ్యంగా కామారెడ్డిలో రేవంత్ రెడ్డి గెలుస్తారని కొంతమంది..కాదు కేసీఆర్ గెలుస్తారని మరికొంతమంది బెట్టింగ్ లు నడుస్తున్నాయి. సిద్ధిపేటలో హరీశ్ రావు మెజారిటీ గతం కంటే ఈ ఎన్నికల్లో తగ్గుతుందని, రేవంత్ రెడ్డి, ఈటల రాజేందర్, బండి సంజయ్, కోమటిరెడ్డి బ్రదర్స్,ఉత్తమ్ కుమార్ రెడ్డి, మల్లారెడ్డి సహా పలువురు నేతలు పోటీ చేస్తున్న స్థానాలపై జోరుగా బెట్టింగులు ఊపందుకున్నాయి. ఈ బెట్టింగ్ ల్లో భాగంగా రూ.లక్ష రూ పాయలు పందెంలో పెడితే డబుల్ వచ్చేలా అంటే రూ. లక్షకు రూ. రెండు లక్షలు ఇచ్చేలా బెట్టింగ్ లు జరుగుతున్నాయి. తెలంగాణ ఎన్నికలు పోలింగ్ పూర్తి అయ్యాక సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెలువడ్డాక బెట్టింగులు జోరందుకున్నాయి. దీని కోసం నెల రోజుల క్రితమే బెట్టింగ్ రాయుళ్లు ఆంధ్రప్రదేశ్ లోని పలు ప్రాంతాల్లో మకాం వేశారు. బెట్టింగులు తెలంగాణ, హైదరాబాద్ లో నిర్వహిస్తే దొరికిపోతామనే భయంతో ఏపీలో కూర్చుని బెట్టింగ్ రాయుళ్లు కాయ్ రాజా కాయ్ అంటూ పందాలు కాస్తున్నారు. దీని కోసం టెక్నాలజీని ఉపయోగించుకుంటున్నారు. పలు యాప్ ల ద్వారా ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర దేశాల నుంచి కూడా ఈ బెట్టింగుల నిర్వహణ జరుగుతోంది. ఈ బెట్టింగ్ లపై అనుమానాలు వచ్చిన పోలీస్ శాఖ దానిపై దృష్టి పెట్టింది. కాగా..ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తెలంగాణ నేతల్లో గుబులు పుట్టిస్తున్నాయి. కాంగ్రెస్ హవా అనే ఎగ్జిట్ పోల్స్ అంచనాలతో ఆ పార్టీ ఫుల్ కాన్ఫిడెన్స్ తో ఉంది. దీని కోసం ఇప్పటినుంచి గెలిచాక తమ అభ్యర్థులను జాగ్రత్త చేసుకునే పనిలో పడింది. దీని కోసం కర్ణాటక క్యాంప్ రాజకీయాల ప్లాన్ లో టీకాంగ్రెస్ ఉన్నట్లుగా తెలుస్తోంది.




## టిఆర్ఎస్ నాయకుల దాడిలో గాయపడిన వ్యక్తులను పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ



మధిర రూరల్ డిసెంబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలోశుక్రవారం జరిగిన శాసన సభ ఎన్నికలు సందర్భంగా వంగవీడు గ్రామం లో బి ఆర్ ఎస్ సర్పంచ్ వైస్ ప్రెసిడెంట్ మరియు సర్పచ్ కుమారులు ఓటమి భయం తో సిదిపోగు గురవయ్య అనే వ్యక్తి పై వ్యక్తిగత దూషణకు దిగి భౌతిక దాడి చేసి గాయ పర్చగా ఈ రోజు సిద్దిపోగు గురవయ్య కుటుంబాన్ని పరామర్శించిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లిసూరం శెట్టి కిషోర్‌లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిఐలూరి సత్యనారాయణ రెడీలి మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లిఅద్దంకి రవికుమార్‌లి మాజీ సర్పంచ్ లిబండి వెంకటేశ్వర్లులి ఒబుల లక్ష్మారెడ్డి లిఓబుల శ్రీనివాసరెడ్డిలి చెరుకూరి సురేష్ సిద్దిపోగు ప్రసాద్ దర్శి కృష్ణ భూక్యా రాంబాబు మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు

## జాతీయ ఖో -ఖో పోటీలకు కారంపూడి బ్రహ్మనాయుడు స్కూల్ విద్యార్థి ఎంపిక




కారంపూడి... డిసెంబర్02...ప్రజాపాలన... ప్రతినిధి :స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గత నెల నవంబర్ లో చిత్తూర్ జిల్లా లోని బంగారుపాలెం లో జరిగిన అండర్ -14 ఖో -ఖో బాలుర విభాగంలో కారంపూడి బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి రెయిన్ పాల్ జాతీయ స్థాయి ఖో -ఖో పోటీలకు ఎంపిక అయ్యాడు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత శివ తెలిపారు. రెయిన్ పాల్ ఈ నెల 4 వ వారం నుండీ ఝూర?ండ్ రాష్ట్రం లోని రాంచీ లో జరుగు జాతీయ స్థాయి ఖో - ఖో పోటీల్లో ఆంధ్ర ప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడు అని పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు , స్వర్ణరాజు లు తెలియజేసారు.పాఠశాలలో జరిగిన అభినందన సభలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గోపి , ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు,అభినందనలు తెలియజేశారు.

## మావోయిస్టు పార్టీ సాంకేతిక నిపుణుల టీం సభ్యుల అరెస్ట్

కామెర వెంకటస్వామి బ్యూరో మంచిర్యాల.: రామగుండము పోలీస్ కమీషనరేట్, మంచిర్యాల జోన్ జైపూర్ పోలీస్ స్టేషన్ పరిదిలోని ఇందారం గ్రామం లోని ఒక ఇంట్లో నిషేదిత సిపిఐ (మావోయిస్ట్) పార్టీ, టెక్నికల్ డిపార్ట్మెంట్, సెంట్రల్ టెక్నికల్ టీమ్ క్యాడర్, కు చెందిన డి. గంగాధర రావు అలియాస్ నర్సన్న , అలియాస్ బక్కన్న, అలియాస్ వెంగో దాదా ను, అతని భార్య భవానీ అలియాస్ సుజాత అలియాస్ శ్యామల లను రామగుండము పోలీస్ కమిషనరేట్ ప్రత్యేక బృందం శనివారం వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు రామగుండం పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపీ రెమారాజేశ్వరీ వివరాలు వెల్లడించారు.మావోయిస్టు పార్టీ సభ్యులు ఉన్నారనే నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం రాత్రి. ఇందారం గ్రామం లోని ఒక ఇంటిని తనిఖి చేసి వారిని అదుపులోకి తీసుకోని పోలీస్ స్టేషన్ కు తరలించి, వారిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. దొంగ గంగాధర



రావు 80 సంవత్సరాల వృద్దుడు ఆంధ్ర ప్రదేశ్, అంబేద్కర్ కోన సీమ జిల్లా, డెల్టా గన్నవరం మండలం, నరేంద్రపురం గ్రామానికి చెందినవారు, భవాని అలియాస్ సుజాతలుప్రస్తుతం జైపూర్ మండలం ఇందారం గ్రామంలో ఉంటున్నారు. వీరు ఇరువురు నిషేధిత సీపీఐ (మావోయిస్ట్) పార్టీ సాంకేతిక విభాగంలో కేంద్ర కమిటీ సభ్యుడిగా పని చేస్తున్నారు. అతను 1969లో వైజాగ్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ చదివాడు. డి. గంగాధర రావు, భవాని అలియాస్ సుజాత అలియాస్ శ్యామల ని వివాహం చేసుకున్నాడు, వారికి ఒక కుమార్తె ఉంది. 1972లో జీవనోపాధి కోసం హైదరాబాద్ వెళ్లి హైదరాబాద్‌లోని ఆస్బెస్టాస్ తయారీ ప్రైవేట్ కంపెనీలో చేరి 1980 వరకు ఆ కంపెనీలో పనిచేశాడు. అక్కడ మావోయిస్టు పార్టీ సిటీ కమిటీ ఆర్గనైజర్ విశ్వం అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి, మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడయ్యాడు. 1980లో మావోయిస్టు పార్టీలో చేరారు. తర్వాత మావోయిస్టు పార్టీ యుఙజీలో చేరారు, 2000 సంవత్సరంలో కేంద్ర కమిటీ ఆయనకు సాంకేతిక విభాగం బాధ్యతలు అప్పగించింది. అందులో అతను ఆయుధాలు , పేలుడు పదార్థాల తయారీదారుని గా పనిచేసాడు. పది నెలల క్రితం కేంద్ర కమిటీ సభ్యుడు చంద్రన్న ఆదేశాల మేరకు ఆయన తన సతీమణి భవాని మావోయిస్టు పార్టీ అభివృద్ధి కోసం మావోయిస్టు పార్టీ అర్బన్ నెట్‌వర్క్, పార్టీని బలోపేతం చేయడం కోసం, పార్టీ నిధుల కోసం, పార్టీలోని యువతను పెద్ద సంఖ్యలో ప్రేరేపించడం, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం , ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇతర ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడడానికి మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామానికి వచ్చారు. అనుమానం రాకుండా ఉండేందుకు జల్లంపెల్లి బక్కయ్య, జల్లంపెల్లి లక్ష్మి పేర్లతో నకిలీ ఆధార్ కార్డులు, పాన్ కార్డులు తయారు చేసి, ఆ పేర్లతో ఇందారంలో స్థలం కొనుగోలు చేసి చిన్న ఇల్లు నిర్మించుకున్నారు. అప్పుడప్పుడు, వారు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన సిరొంచకు వెళ్లి, మావోయిస్టు పార్టీ సెంట్రల్




కమిటీ సభ్యుడు చంద్రన్న , రాష్ట్ర కమిటీ సభ్యులు భాస్కర్, బండి ప్రకాష్, బడే చొక్కారావు అలియాస్ దామోదర్‌లతో కలిసి పార్టీ సమావేశాలకు హాజరవుతారు. పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన విషయాలను వారితో వాట్సాప్‌లో చర్చించేవారు. తెలంగాణ, ఒరిస్సా, ఛత్తీస్గడ్, జార్ఖండ్, రాష్ట్రాల్లో గత రెండు మూడు సంవత్సరాలుగా తిరుగుతూ మావోయిస్టు కార్యకలాపాలు చేయడం జరిగింది. గత కొద్ది నెలల క్రితం ఇందారం గ్రామానికి రావడం జరిగింది. ఇతనికి సహాయం చేసిన సిపిఐ మావోయిస్టు సానుభూతిపరుడైన చిప్పకుర్తి శ్రీనివాస్ , పెంచికల్పేట్ మండలం కమాన్పూర్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతని కోసం ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది త్వరలోనే అతని పట్టుకుంటామన్నారు.

## విశాఖలో పెరుగుతున్న సిక్ ఇండస్ట్రీస్

విశాఖపట్టణం, డిసెంబర్ 2, :ఎంఎస్ఎంఇల ఎగుమతులు ఏటికేడాది పడిపోతున్నాయి. మన రాష్ట్రంలో విశాఖపట్నంలో నెలకొన్న పరిస్థితులే దేశవ్యాప్తంగా ఎంఎస్ఎంఇల దుస్థితికి ఉదాహరణ. ఒకప్పుడు విశాఖకు ఖ్యాతి తెచ్చిన ఆటోనగర్ ఇప్పుడు వెలవెలలాడుతోంది. 30 ఏళ్ల క్రితం 1,200 ఎకరాల్లో 800 పరిశ్రమలతో స్థాపితమైన గాజువాక, పెదగంట్యాడ, ఆటో నగర్‌లో చిన్న పరిశ్రమలు క్రమంగా రెండు వేల యూనిట్ల వరకూ పెరిగాయి. తాజాగా వీటిలో 200 వరకూ మూతపడి సరుకు గొడౌన్లుగా మారిపోయాయి. దీంతో ఇండిస్టీపై ప్రత్యక్ష, పరోక్షంగా ఆధారపడిన సుమారు 40 వేల మంది కార్మికుల ఉపాధి ప్రశ్నార్థకంగా మారింది. ప్రతి నెలా రూ.800 కోట్లు టర్నోవర్ ఉండే ఆటో నగర్ ఇండిస్టీలో పరిశ్రమల మూతతో రూ.400 కోట్లకు పడిపోయింది. అప్పారెల్ (దుస్తుల తయారీ) పరిశ్రమలు 30కి 25 పూర్తిగా మూతపడడంతో దీంట్లో పనిచేసే మహిళా కార్మికులు ఆరు వేల మంది వేర్వేరు చోట్లకు తరలిపోయారు. ఆటో నగర్‌లోని డి, బి బ్లాక్‌లో 90 శాతం ఇలా మూతపడ్డాయి. దేశంలో చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం కరువవుతోంది. దేశంలో ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణం. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయం శరాఘాతంగా మారింది. ఐరన్ ఓర్ ప్లాంట్‌కు అందకపోవడం, మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌ల్లో ఒకదాన్ని పూర్తిగా, మరోదాన్ని పాక్షికంగా మూసేయడంతో ఆటో నగర్ ఇండిస్టీలో పరిశ్రమలకూ పనిలేకుండా పోయింది. వేల సంఖ్యలోకార్మికులకు ఉపాధి అనిశ్చితిలో పడింది. విశాఖ ఆర్థిక వ్యవస్థకు 30 శాతం ఆధారమైన స్టీల్‌ప్లాంట్‌పై నీలినీడలతో ఎంఎస్ఎంఇ పరికరాల సరఫరాతో జరగాల్సిన ఉత్పత్తుల ఎగుమతులు 15 శాతం పడిపోయాయని పారిశ్రామిక వర్గాలు చెబుతున్నాయి.ఒకవైపు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయం, మరోవైపు ఆర్థిక మాంద్య పరిస్థితులు, గతంలో నోట్ల రద్దు, జిఎస్‌టి భారం, కోవిడ్-19 పరిస్థితుల దుష్ప్ర భావాలు ఆటో నగర్ ఇండిస్ట్రీస్‌పై పడ్డాయి. ప్రభుత్వాల సాయం లేకపోవడంతో కోలుకోలేని దెబ్బ తగిలింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఏటా రావాల్సిన రూ.15 కోట్ల మేర ఇన్సెంటివ్స్ మూడేళ్లుగా ఆగిపోయాయి. -ఎ.కృష్ణబాలాజీ, ఆలిండియా స్మాల్ స్కేల్ ఇండిస్టీస్ ఎపి కో-ఆర్డినేటర్ (నేషనల్ వర్కింగ్ కమిటీ మెంబర్, లఘు ఉద్యోగ్ భారతి)15 రోజులు మాత్రమే ఆటో నగర్‌లో పని లభిస్తోంది. నడుస్తున్న పరిశ్రమల చుట్టూ పనికోసం తిరగాల్సి వస్తోంది. పరిశ్రమలన్నీ వరస కట్టి మూతపడుతుండడంతో పనుల కోసం నాలాంటి కార్మికులంతా వెతుక్కోవాల్సి వస్తోంది. పాలకులు పట్టించుకోవడం లేదు. -ఎం.అప్పలనాయుడు, ఎలక్ట్రికల్ పేనల్ బోర్డు స్కిల్ వర్కర్, ఆటో నగర్ఆటో నగర్ ఇండిస్టియల్ ఎస్టేట్‌లో సుమారు 35 పరిశ్రమల వరకూ సిక్ అయి మూతపడ్డాయన్న వివరాలు మా దృష్టికి వచ్చాయి. టెక్నాలజీకి తగ్గట్టుగా అప్‌గ్రేడ్ కావాలి. అవసరాలు, డిమాండ్‌కు తగ్గట్టుగా ఉత్పత్తులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. నిలదొక్కుకోవడానికి ప్యాకేజీలు ఇచ్చినా ఏం లాభమూ ఉండదు. -సిహెచ్.గణపతి, జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్.

## ఏపీ టీడీపీలో ఎగ్జిట్ జోష్...

విజయవాడ, డిసెంబర్ 2,: తెలంగాణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీది విచిత్ర పరిస్థితి. ఆ పార్టీ శ్రేణులు కాంగ్రెస్కు మద్దతు తెలుపుతున్నాయి. నాయకత్వం మాత్రం వ్యూహాత్మకంగా సైలెంట్ గా ఉంది. కొన్నిచోట్ల బిజెపి, మరికొన్ని చోట్ల బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమాల్లో టిడిపి జెండాలు కనిపిస్తున్నాయి. పార్టీ శ్రేణులను నియంత్రించే స్థితిలో నాయకత్వం లేదు. అయితే అసలు టిడిపి వ్యూహం అనేది ఏంటన్నది ఎవరికీ అంతు పట్టడం లేదు. అయితే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలవాలన్న బలమైన ఆకాంక్ష టిడిపిలో ఉందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.తెలంగాణ ఎన్నికల ఫలితాల పర్యవసానాలు ఏపీ పై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి రేవంత్ రెడ్డి సీఎం అయితే తెలుగుదేశం పార్టీలో ఒక ఊపు వచ్చే అవకాశం ఉంది. కచ్చితంగా అది వచ్చే ఎన్నికల్లో ఏపీలో తెలుగుదేశానికి ఒక టానిక్ లా పనిచేస్తుంది. గత ఎన్నికల్లో కెసిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ఏ స్థాయిలో వైసీపీకి సహాయం చేసిందో అందరికీ తెలిసిందే. ఏపీలో వ్యాపారస్తుల మూలాలు, సినీ రంగం ప్రభావం వంటి వాటితో జగన్కు కేసిఆర్ చాలా రకాలుగా సహాయ సహకారాలు అందించారు.వైసిపి గెలుపునకు ఇదో ప్రధాన కారణమైంది.తెలుగుదేశం పార్టీ సైలెంట్ గా ఉన్నా.. మెజారిటీ క్యాడర్ మాత్రం కాంగ్రెస్ పార్టీకి జై కొట్టినట్టు వార్తలు వచ్చాయి. ప్రధానంగా ఓ ప్రధాన సామాజిక వర్గం కాంగ్రెస్కు బాహటంగానే మద్దతు ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే.. అది తమ వల్లనేనని.. చంద్రబాబుకు ఇబ్బందులు పెట్టడం వల్లే అటు బిఆర్ఎస్, ఇటు బిజెపి ఓడిపోయాయని ప్రచారం మొదలు పెడతారు. జనసేనలో సైతం ఓ రకమైన ఆలోచన తీసుకొస్తారు. ఒకవేళ తెలంగాణతో పాటు మిగతా రాష్ట్రాల్లో సైతం కాంగ్రెస్కు అనుకూల ఫలితాలు వస్తే చంద్రబాబు కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తారు. ఒక్క తెలంగాణ ఫలితం తోనే ఏపీ రాజకీయాల్లో టిడిపి అనుసరించే వ్యూహం ఆధారపడి ఉంది. అయితే బీ ఆర్ఎస్ గెలిచినా.. బిజెపికి ఆశించిన స్థాయిలో స్థానాలు వచ్చినా.. అది తెలుగుదేశం పార్టీపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఎటువంటి పర్యవసానాలకైనా ఎదుర్కొనేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉంది. తెలంగాణ ఫలితాల తరువాతే సరికొత్త వ్యూహాలను అమలు చేసేందుకు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

## వైసీపీలో ఆమంచి చిచ్చు..



ఒంగోలు, డిసెంబర్ 2, :గత ఎన్నికల్లో ఆమంచి కృష్ణమోహన్ వైసీపీ అభ్యర్థిగా చీరాల నుంచి బరిలో దిగారు. అప్పటివరకు తెలుగుదేశం పార్టీలో ఉన్న ఆమంచి వైసిపి గూటికి చేరి టికెట్ దక్కించుకున్నారు. దీంతో కృష్ణమోహన్ను ఎలాగైనా దెబ్బ కొట్టాలని చంద్రబాబు భావించారు.గత ఎన్నికల్లో ఆమంచి కృష్ణమోహన్ వైసీపీ అభ్యర్థిగా చీరాల నుంచి బరిలో దిగారు. అప్పటివరకు తెలుగుదేశం పార్టీలో ఉన్న ఆమంచి వైసిపి గూటికి చేరి టికెట్ దక్కించుకున్నారు. దీంతో కృష్ణమోహన్ను ఎలాగైనా దెబ్బ కొట్టాలని చంద్రబాబు భావించారు. అనూహ్యంగా చివరి నిమిషంలో కరణం బలరాం రంగంలోకి దించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా జగన్ ప్రభంజనం వీచినా.. చీరాలలో మాత్రం టిడిపి అభ్యర్థి కరణం బలరాం గెలుపొందారు. అయితే ఎన్నికల అనంతరం మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కరణం బలరాం వైసీపీలోకి వచ్చారు. ఇది ఆమంచి కృష్ణమోహన్ కు మింగుడు పడలేదు. రెండు వర్గాల మధ్య గొడవలు, వివాదాలు నడిచాయి. దీంతో సీఎం జగన్ స్పందించాల్సి వచ్చింది. ఆమంచి కృష్ణమోహన్ ను పర్చూరుకు పంపించడంతో కొంతవరకు వివాదాలను నియంత్రించగలిగారు. అయితే పర్చూరు వెళ్ళినా చీరాలపై కృష్ణ మోహన్ ఆసక్తి వీడలేదు. మొన్న ఆ మధ్యన పంచాయతీ ఉప ఎన్నికల్లో కరణం బలరాం వర్గీయులతో గొడవ కూడా పడ్డారు. ఒకానొక దశలో ఇరు వర్గాల వారు కొట్టుకున్నారు. దీంతో పార్టీ హై కమాండ్ కు ఇదో తలనొప్పిగా మారింది. ఆమంచి కృష్ణమోహన్ విషయంలో ఎలా ముందుకెళ్లాలో తెలియడం లేదు. బలమైన నేత కావడంతో ఆచితూచి వ్యవహరించాల్సి వస్తోందని వైసీపీలో ఒక రకమైన ప్రచారం జరుగుతోంది. అటు పర్చూరులో సైతం ఆమంచి కృష్ణమోహన్ పరిస్థితి ఏమంత బాగాలేదు. ఆయన పార్టీలో ఉంటారా? ఉండరా? అన్న టాక్ కూడా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో ఆయనపై సొంత పార్టీ నేతలే తిరుగు బాటుబావుట ఎగురవేస్తున్నారు. నియోజకవర్గంలోని చిన్నగంజాం ఎంపీపీ కోమట్ల అంకమ్మ రెడ్డి అసమ్మతి స్వరం వినిపించారు. ఏకంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ఆమంచి వద్దు జగన్ ముద్దు అని నినదించారు. ఆమంచి కృష్ణమోహన్ ఒంటెద్దు పోకడలను దుయ్యబట్టారు. ఆయన నాయకత్వంలో పనిచేసేది లేదని తేల్చి చెప్పారు. దీంతో అటు చీరాల, ఇటు పర్చూరులో ఆమంచి కొత్త తలనొప్పులు తీస్తున్నారని హై కమాండ్ భావిస్తోంది. ఎప్పటికీ ఆమంచి కృష్ణమోహన్ సోదరుడు జనసేనలో చేరారు. త్వరలో కృష్ణమోహన్ సైతం చేరుతారని ప్రచారం జరుగుతోంది. సరిగ్గా ఎటువంటి సమయంలోనే కృష్ణమోహన్ పై సొంత పార్టీ శ్రేణులు తిరుగుబాటు చేయడం విశేషం. మున్ముందు మాత్రం వైసీపీలో కృష్ణ మోహన్ పెను సంచలనాలకు వేదికయ్యే అవకాశం ఉంది.

## బంగారం మాయం... బీఎం ఆత్మహత్య



శ్రీకాకుళం, డిసెంబర్ 2, :బ్యాంకులో బంగారం మాయమైంది. ఖాతాదారులు తాము తీసుకున్న రుణం తీర్చేసినా వాళ్లకు బంగారం అందలేదు. దీంతో వారు కొద్ది రోజులుగా ఆందోళన చేస్తుండగా, ఆరా తీసిన అధికారులు 7 కిలోల బంగారం మాయమైనట్లు గుర్తించారు. ఈ క్రమంలోనే గోల్డ్ కస్టోడియన్ విధుల్లో ఉన్న మహిళా ఉద్యోగిని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటన శ్రీకాకుళం జిల్లాలో సంచలనం సృష్టించింది.శ్రీకాకుళం జిల్లా గార ఎస్బీఐలో బంగారం గల్లంతు వ్యవహారం కలకలం రేపింది. ఖాతాదారులు తనఖా పెట్టిన 7 కిలోల బంగారం ఆభరణాలు గల్లంతయ్యాయి. సదరు ఖాతాదారులు రుణాలు తీర్చినా వారికి బంగారం ఇవ్వలేదు. దీంతో వారు ఆందోళనకు దిగారు. దాదాపు రూ.4 కోట్ల విలువైన బంగారం మాయమైనట్లు అధికారులు గుర్తించారు. ఇది ఇంటి దొంగల పనే అనే అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా, విచారణకు ముందే బ్యాంకులో పని చేస్తున్న మహిళా ఉద్యోగిని ఆత్మహత్యకు పాల్పడ్డారు. అప్పులు తీర్చిన ఖాతాదారులు నగలు ఇవ్వకపోవడంతో నవంబర్ 27న బ్యాంకు ముందు ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో శ్రీకాకుళం రీజనల్ మేనేజర్, ఆడిట్ కారణంగానే జాప్యం జరుగుతోందని, వదంతులు నమ్మొద్దని వారికి సద్దిచెప్పారు. డిసెంబర్ 8 వరకూ ఓపిక పట్టాలని, ఈ లోపే బంగారం అప్పగిస్తామని హామీ ఇచ్చారు. అయితే, బ్యాంకులో ఆడిట్ జరుగుతున్న సమయంలోనే గోల్డ్ లోన్స్ బాధ్యతలు చూసే డిప్యూటీ మేనేజర్ స్వప్నప్రియ నవంబర్ 29న ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ క్రమంలో బంగారం పక్కదారి పట్టడంతోనే ఉద్యోగిని ఆత్మహత్యకు పాల్పడ్డారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బంగారం మాయం వ్యవహారంలో ఉద్యోగుల ప్రమేయం కూడా ఉండొచ్చనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో మరోసారి ఖాతాదారులు బ్యాంకు ముందు ఆందోళనకు దిగారు. అయితే, బ్యాంకులో నగలు మాయమైనట్లు అంతర్గత విచారణలో గుర్తించినా అధికారులు బయటకు పొక్కకుండా జాగ్రత్తవద్దారం. బంగారం గల్లంతు వ్యవహారంలో స్వప్న ప్రియను బాధ్యురాలిని చేస్తూ, నవంబర్ 20 నుంచి సెలవుపై పంపారు. అనంతరం రెండుసార్లు విచారణకు పిలిపించారు. డిసెంబర్ 8న ఖాతాదారులకు కచ్చితంగా బంగారం అప్పగిస్తామని అధికారులు స్పష్టం చేశారు. అయితే, ఈ లోపే మహిళా ఉద్యోగిని ఆత్మహత్యకు పాల్పడడంతో గురువారం పోలీసులను ఆశ్రయించారు. బంగారం మాయం కావడంలో ఉద్యోగుల పాత్రపై అనుమానం ఉందంటూ ఎస్బీఐ రీజినల్ మేనేజర్ రాజు, బ్రాంచి మేనేజర్ సీహెచ్.రాధాకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 7 కేజీల బంగారం ఆభరణాలు (విలువ రూ.4.07 కోట్లు) మాయమైనట్లు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాన్ ఇండియా లెవెల్లో "సిల్క్ స్మిత" బయోపిక్



తెలుగు చలన చిత్ర పరిశ్రమ దగ్గర గ్లామ్ సాంగ్స్ లో అయితే ఒక స్టాండర్డ్స్ ని సెట్ చేసి సరికొత్త ట్రెండ్ తీసుకొచ్చిన నటి సిల్క్ స్మిత కోసం ప్రత్యేకంగా చెప్పాలిన పని లేదు. విజయలక్ష్మి వడ్లపాటిగా వెండితెరకు పరిచయం అయ్యిన తాను అక్కడ నుంచి సిల్క్ స్మితగా ఇండియన్ సినిమాని ఊపేసిన తాను తన ఆన్ స్క్రీన్ లైఫ్ కోసం చాలా మందికి తెలిసి ఉండొచ్చు కానీ ఆమె విషయంలో తెలియని కోణం కోసం చాలా మందికి తెలియకపోవచ్చు.మరి దానిని కూడా తెలిజేసే ప్రయత్నంగా దర్శకుడు జయరాం అలాగే నిర్మాత ఎస్ బి విజయ్ ల కలయికలో అయితే చేస్తున్నారు. టైటిల్ కూడా "సిల్క్ స్మిత" అనే అనౌన్స్ చేసి పాన్ ఇండియా భాషల్లో ఈ సినిమా ప్లాన్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. మరి ఈ చిత్రంలో సిల్క్ స్మిత పాత్రని రీసెంట్ గా నటసింహ బాలకృష్ణతో "వీరసింహా రెడ్డి" చిత్రంలో స్పెషల్ సాంగ్ లో కనిపించిన నటి చంద్రిక రవి పోషిస్తుండగా ఆమెపై ఫస్ట్ లుక్ పోస్టర్ ని కూడా ఇప్పుడు మేకర్స్ రివీల్ చేశారు. మరి ఇందులో ఆమె పర్ఫెక్ట్ గా సూట్ అయ్యింది అని చెప్పాలి. మరి అన్ని పనులు కంప్లీట్ చేసుకొని ఈ చిత్రం అతి త్వరలోనే రిలీజ్ కి సిద్ధం కానుంది.

## మాస్ అవతార్ లో విశాల్ 32 టైటిల్, ఫస్ట్ లుక్ వచ్చేసింది.!




కోలీవుడ్ యాక్షన్ హీరోగా నటించిన రీసెంట్ చిత్రం "మార్క్ ఆంటోనీ" తర్వాత తాను చాలా కాలం తర్వాత మళ్ళీ ఫామ్ లోకి రాగ ఈ చిత్రం తర్వాత మళ్ళీ తన మాస్ దర్శకుడు హరితో సాలిడ్ ప్రాజెక్ట్ ని తాను అనౌన్స్ చేసాడు. మరి ఈ చిత్రం విశాల్ కెరీర్ లో 32వ సినిమా ఇది కాగా మేకర్స్ ఆల్రెడీ షూటింగ్ కూడా స్టార్ట్ చేశారు. అయితే ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్ ని రిలీజ్ చేస్తామని ఆల్రెడీ కన్ఫర్మ్ చేశారు.ఇక ఈ చిత్రం నుంచి విశాల్ పై ఓ పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ రిలీజ్ చేసి ఈ చిత్రానికి "రత్నం" అనే టైటిల్ ని ఫిక్స్ చేశారు. అలాగే ఈ లుక్ లో విశాల్ మంచి పవర్ ఫుల్ గా ఓ చేతిలో కత్తి మరో చేతిలో నరికేసిన తలతో అయితే కనిపిస్తున్నాడు. దీనితో ఈ సినిమాలో ఏ రేంజ్ వైలెన్స్ ఉంటుందో అర్థం అవుతుంది. ఇక ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా 2024 వేసవి కానుకగా ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నట్టుగా విశాల్ కన్ఫర్మ్ చేసాడు.

# యానిమాల్.. ఆ సీన్ ఎగిరిపాయే..




సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో వచ్చిన యానిమల్ సినిమా మొదటిరోజు బాక్సాఫీస్ వద్ద ఊహించని స్థాయిలో కలెక్షన్స్ సొంతం చేసుకుంది. బాలీవుడ్ ఇండస్ట్రీలో ఈ ఏడాది బెస్ట్ ఓపెనింగ్స్ అందుకున్న సినిమాల్లో ఒకటిగా నిలిచిన యానిమాల్ ఇటు సౌత్ ఇండస్ట్రీలో కూడా అంతకుమించి అనేలా ఇంపాక్ట్ చూపించడం విశేషం. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా మీడియం రేంజ్ హీరోలకు దీటుగా కలెక్షన్స్ అందుకోవడం ఆశ్చర్యనే కలిగిస్తోంది. ఇక నటుడిగా ప్రతి సన్నివేశంలోనూ రణబీర్ మిగతా యాక్టర్స్ ను డామినేట్ చేస్తూ వచ్చాడు. దర్శకుడు సందీప్ పూర్తిస్థాయిలో రణబీర్ టాలెంట్ ను వాడుకున్నాడు. కేవలం రొమాంటిక్ సన్నివేశాల్లోనే కాకుండా యాక్షన్ ఎపిసోడ్స్ లోనూ అతను చూపించిన షేడ్స్ ఇందులో బాగా వర్క్ అవుట్ అయ్యాయి.అయితే సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ తోనే ఈ సినిమాను మొదటి రోజు చూడాలి అని ఓ వర్గం ఆడియెన్స్ డిసైడ్ అయ్యారు. దర్శకుడు సందీప్ రెడ్డివంగా ట్రైలర్ నుంచి పాటల వరకు అన్నీ కూడా సినిమాపై హైప్ క్రియేట్ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకున్నాడు. అయితే ఒక కీలకమైన సన్నివేశం లేకపోవడం మాత్రం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది పాపా మేరీ జాన్(నాన్నా నువ్వే ప్రాణం) పాట లిరికల్ వీడియో విడుదల చేసినప్పుడు అందులో ఒక చోట రన్బీర్ కపూర్ తాగేసి విమానంలో డ్రైవింగ్ కంట్రోల్ తన చేతిలోకి తీసుకుంటాడు. తన సిక్కు గ్యాంగ్ చూస్తుండగా అతను అలా చేస్తుంటే.. అప్పుడు బ్యాక్ గ్రౌండ్ స్కోర్, హీరో ఎక్స్ ప్రెషన్లు బాగా హైలెట్ అయ్యాయి. వెండితెర పై ఈ సీన్ ఎలా ఉంటుందో అని ఓ వర్గం ఫ్యాన్స్ థియేటర్ లో చూడగా అసలు అది ఎక్కడ లేకపోవడం షాక్ అయ్యారు. అసలు సందీప్ అంత మంచి సన్నివేశాన్ని ఎందుకు తీసేసాడు అనే విధంగా ఇప్పుడు సోషల్ మీడియాలో కామెంట్స్ వస్తూ ఉన్నాయి. దాన్ని తీసే బదులు ఫస్ట్ హాఫ్ లో కొన్ని సన్నివేశాలు అలాగే సెకండ్ హాఫ్ లో హీరోయిన్ కు సంబంధించిన మరికొన్ని సన్నివేశాలు తొలగిస్తే సరిపోయేది అనేలా కూడా అభిప్రాయాలు వస్తూ ఉన్నాయి. మరి ఈ విషయంలో దర్శకుడు సందీప్ రెడ్డి ఇంటర్వ్యూలలో ఏమైనా స్పందిస్తాడో లేదో చూడాలి.

# KGF సలార్.. ఆమ్లెట్ తిప్పేసిన నీల్?



కేజీఎఫ్ సినిమాతో కన్నడ సినిమా ఇండస్ట్రీ స్థాయిని పెంచిన దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పుడు సలార్ సినిమాతో అంతకుమించి అనేలా సక్సెస్ అందుకోబోతున్నాడు అనే విధంగా ఫ్యాన్స్ నుంచి అయితే మంచి కామెంట్స్ వచ్చాయి. కానీ నిన్న విడుదలైన ట్రైలర్ పై మాత్రం విభిన్న తరహాలో అభిప్రాయాలు వెలువడుతున్నాయి. ఈ ట్రైలర్ అయితే అనుకున్నంత స్థాయిలో ఆకట్టుకోలేదని, నీల్ KGF ఆమ్లెట్ ను తిప్పేసి సలార్ మసాలా కలిపాడు అనేలా కూడా కామెంట్స్ వస్తున్నాయి. ముఖ్యంగా ఈ సినిమాకు కేజీఎఫ్ కు లింక్ ఉంటుందేమో అని మొదట చాలా రకాల గాసిప్స్ వినిపించాయి. అయితే అందులో ఎలాంటి నిజం లేదు అని డైరెక్ట్ గానే దర్శకుడు క్లారిటీ ఇచ్చేశాడు. ఇది పూర్తిగా మరొక ప్రపంచంలో నడిచే కదా అని వివరణ ఇవ్వడంతో సలార్ ఎలా ఉంటుందో అని అనుకున్నారు. అయితే ఈ సినిమా కేజిఎఫ్ కు పెద్దగా లింకు లేకపోయినప్పటికీ దాదాపు అక్కడ ఉన్న వాతావరణం ఇందులోను కనిపిస్తోందని ట్రైలర్ తో అర్థమైంది. అంతేకాకుండా క్యారెక్టర్లు ఎలివేషన్స్ ఇలా ప్రతి ఒక్కటి కూడా కేజీఎఫ్ తరహా షేడ్స్ కనిపిస్తూ ఉండడం మైనస్ గా మారే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. దర్శకుడు తన మార్కుకు తగ్గట్టుగా డార్క్ తరహా యాక్షన్ హైలెట్ చేయబోతున్నట్లు ట్రైలర్ తో క్లారిటీ వచ్చేసింది. అయితే ఇందులో కేజీఎఫ్ లో ఎలాగైతే హీరో చిన్నప్పుడు క్యారెక్టర్ ఉంటుందో ఇప్పుడు సలార్ లో కూడా ప్రభాస్ దేవా క్యారెక్టర్ ను హైలెట్ చేశారు. అక్కడ అమ్మ కోరిక కోసం అయితే ఇక్కడ స్నేహితుడి కోసం ఎంత దూరమైనా వెళ్లే హీరోగా చూపించారు. కేజీఎఫ్ సామ్రాజ్యంకు తగ్గట్టుగానే సలార్ ఖాన్ సార్ అనే ఒక సామ్రాజ్యాన్ని హైలెట్ చేశారు. ఇక యాక్షన్ సన్నివేశాలు కూడా దాదాపు కేజీఎఫ్ కు మ్యాచ్ అవుతున్నాయి. అంతేకాకుండా కేజీఎఫ్ లో ఉన్న చాలా మంది నటీనటులు సలార్ లో కూడా ఉండడం తో ఆ తరహా అభిప్రాయాలు అయితే వస్తున్నాయి.ఏది ఏమైనాప్పటికీ KGF తరహాలో లింక్స్ ఉండడం సినిమాపై కొంత ప్రభావం చూపే అవకాశం అయితే ఉంది. అసలే ప్రభాస్ సక్సెస్ లేక సతమతమవుతున్న తరుణంలో ఈ తరహా నెగెటివిటీ పాయింట్స్ ఫ్యాన్స్ కంగారు పెడుతోంది. మరి దర్శకుడు ప్రశాంత్ మొత్తం సినిమాతో ఎంతవరకు మెప్పిస్తాడో చూడాలి.


# ప్రిన్సెస్ కూల్ ఫోజ్ ఇస్తే ఇలా



మరాఠీ బ్యూటీ మృణాల్ ఠాకూర్ ట్యాలెంట్ ప్లస్ డేరింగ్ అండ్ డ్యాషింగ్ గాళ్ అని చెప్పాల్సిన పనిలేదు. బుల్లి తెర నుంచి పెద్ద తెరకెక్కిన మృణాల్ నట జీవితంలో ఎన్నో సవాళ్లున్నాయి. అవన్నీ అమ్మడిని జీవితంలో మరింత రాటు దేల్చాయి. తనలో డేర్ అండ్ డ్యాషింగ్ క్వాలిటీని అక్కడ నుంచి బిల్డ్ అయిందే. ఇక నటిగా ఆమె స్థానం గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆమె ఎంత గొప్ప నటి అన్నది అంతటి టఫ్ రోల్ నే ఎంతో సునాయాసంగా చేసింది. అలాంటి నటి ఎలాంటి పాత్రలోనైనా పరకాయ ప్రవేశం చేస్తుంది. అమ్మడితో ఎలాంటి ఎక్స్ పెరిమెంటల్స్ అయినా చేయొచ్చు. అందుకే ఎంతో మంది భామలున్నా..నాని అండ్ కో పనిగట్టుకుని మరీ మృణాల్ ని ఎంపిక చేసారు. కేవలం ట్యాలెంట్ తో మాత్రమే నాని కల్పించిన అవకాశం. నాని నరనన హీరోయిన్లు అంటే కచ్చితంగా వాళ్లు గ్రేట్ పెర్ఫార్మర్స్ అవ్వాల్సిందే. అమ్మడు కాంపిటీషన్ వరల్డ్ లో ఏమాత్రం తగ్గదు. సమయం..సందర్భాన్ని బట్టి తనలో సెకెండ్ యాంగిల్ ని కూడా బయటకు తెస్తుంటుంది. కుర్రకారుని హీటెక్కించే ఫోటోలతో నెట్టింట సంచలనం రేపుతుంటుంది. తాజాగా మృణాల్ కూల్ లుక్ ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. అందులో అమ్మడు బ్లాక్ దుస్తుల్లోకి దూరిపోయింది. టాప్ గీతలతో కూడిన డిజైన్ పై మ్యాచింగ్ బాటమ్ ధిరంచింది. అన్నింటికి మించి వేసుకున్న ఉంగరాలు వేళ్లను మరింత అందంగా తీర్చిదిద్దాయి. చెక్క కుర్చీపై అమ్మడి భంగిమలు ఇంట్రెస్టింగ్. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. అభిమానులు తమదైన శైలిలో ప్రపోజ్ చేస్తున్నారు. హార్ట్ ఎమోజీలతో ఇన్ బాక్స్ నిండిపోతుంది.



## 75 మిలియన్ కి పైగా వ్యూస్ తో "సలార్" సునామి.!




ప్రస్తుతం పాన్ ఇండియా మార్కెట్ లో మాట్లాడుకుంటున్న మరో బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ చిత్రమే "సలార్". ప్రభాస్ హీరోగా దర్శకుడు ప్రశాంత్ నీల్ కలయికలో మొట్టమొదటి సారిగా వస్తున్నా ఈ సెన్సేషనల్ యాక్షన్ ప్రాజెక్ట్ పై ఉన్న హైప్ కోసం ఆడియెన్స్ కి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇక అవైటెడ్ ట్రైలర్ ని కూడా మేకర్స్ రిలీజ్ చేయగా దీనికి ఇప్పుడు అన్ని భాషల్లో కూడా ఒక మాసివ్ రెస్పాన్స్ అయితే నమోదు అవుతుంది.మరి ఈ ట్రైలర్ వచ్చి ఇంకా 24 గంటలు కంప్లీట్ కాకుండానే ఎన్నో రికార్డ్స్ సెట్ చేస్తుంది. మొత్తం ఐదు భాషల్లో రిలీజ్ అయ్యిన ఈ ట్రైలర్ అయితే ఈ ఐదు భాషల్లో ఇప్పుడు ఏకంగా 75 మిలియన్ కి పైగా వ్యూస్ ని క్రాస్ చేసేసి సత్తా చాటుతుంది. దీనితో ఈ సినిమా పట్ల ఆడియెన్స్ ఏ లెవెల్లో ఆసక్తిగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. మరి ఈ మొత్తం 24 గంటల్లో అయితే ఈ మార్క్ 100 మిలియన్ దాటినా కూడా ఎలాంటి ఆశ్చర్యం లేదని చెప్పాలి. మరి ఆ స్టాట్స్ ఎంత వస్తాయో అనేది చూడాల్సిందే.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989